1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

మిషన్ భగీరథ ట్యాంకుల్లో...

- గ్రామాల్లో కొద్దిగా వస్తున్న తాగునీళ్లు
- నిండని మిషన్ భగీరథ ట్యాంకులు
- గ్రామాల్లోమొదలైన తాగునీటి ఎద్దడి

నీళ్లు నిల్..!



నవతెలంగాణ - పెద్దవూర

మిషన్ భగీరథ ట్యాంకులు ప్రారంభంలో 6 నెల్లు ఏ గ్రామంలో చూసిన నిండి పోయి కిందపడేవి. ఆ తరువాత కొంత కాలం నిండుగాపెట్టి ఆపేసే వారు. రెండేళ్లుగా మండలంలో ఒక్క ట్యాంక్ కూడా నిండడం లేదు. గతేడాది మార్చి నుంచి జూన్ 15 వరకు కూడా సాగర్ జలాశయంలో నీళ్లు లేవు కాబట్టి సరిపోనూ ఇవ్వలేదంటున్నారు. ఈ ఏడాది జూన్ 15 నుంచి సాగర్ జాలాశయంలో నీళ్లు ఉన్నా ఇప్పుడు కూడా అంతకు ముందు కంటే తక్కువ సేపు ఎందుకు నీళ్లు వస్తున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తరచూ పైపులు లీకేజీలతో మూడు, నాలుగు రోజులు వరకు నీళ్లు రావడం లేదు. పగిలిన చోటనే మళ్లీ పగులు తున్నాయి. అవి పగలకుండా చూసుకునే బాధ్యత, వెంటనే మరమ్మతులు చేయాలని ఆలోచన సంబంధిత అధికారులకు లేదా అని ప్రజలుప్రశ్నిస్తున్నారు. గత వేసవి కాలంలో నాగార్జున సాగర్ జలాశయంలో నీళ్లలేక మండలం లోని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొంది. కానీ ఇప్పుడు ప్రాజెక్టులో నీళ్లు ఉన్నా మండలంలో ఏ గ్రామాల్లో ఏఒక్క మిషన్ భగీరథ ట్యాంక్ నిండా నీళ్లు నింపడం లేదు.

మండలంలోని 26 పంచాయతీ లలో 54 అవాస గ్రామాలు వున్నాయి. అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు.గత సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా మండలంలో భూగర్భ జలమట్టం బాగా తగ్గిపోయింది. దీంతో చాలా గ్రామాల్లోని తాగునీటి బోర్లలో నీరు అడుగంటి పైకి రావడంలేదు. కొన్ని గ్రామాల్లో బోర్లు పూర్తిగా ఎండిపోయాయి. కానీ జాలాశయాల్లో నీళ్ళున్నా ప్రజలకీ సరిపోను తాగునీళ్లు అందలేదు. మిషన్ భగీరథ పైపుల్లో బిందెడు నీటి కోసం గ్రామీణ ప్రజలు చాలా సేపు కొద్దీ నిరీక్షణ చేయాల్సి వస్తోంది.

వేసవి ప్రారంభంలో మండలం లోని గ్రామాల్లో రోజు రోజుకు తాగునీటి ఎద్దడి నెలకొంది. సాగర్ జలాశయం లో నీళు ఉన్నాయి.అయినప్పటికీ మండలంలో ఎక్కడా ఏ గ్రామం లో కూడా మిషన్ భగీరథ ట్యాంకులు నిండడం లేదని తక్కువగా కొద్ది సేపు కేవలం 5 నుంచి 10 నిముషాలు మాత్రమే వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై లైన్‌మెలను అడిగితే మాకేమి తెలుసు పైనుంచే నీళ్లు రావడం లేదని సమాధానం చెపుతున్నారు. తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు.అయినా సంబంధిత అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కతాలగూడ శ్మశాన వాటికలో,,,
మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నవ తెలంగాణ -క్లాక్ టవర్

నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కతాల్ గూడ శ్మశాన వాటిక లో ప్రహరీ గోడ నిర్మాణం ,ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా 11వ వార్డు సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పట్టణంలో 2013లో విలీనమైన మామిళ్లగూడెం గ్రామపంచాయతీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. విలీనం అయిన తర్వాత ఉపాధి హామీ పని కోల్పోయారని ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తూ పట్టణ ప్రాంతాల్లో ఉన్న భూమిలేని పేదలను విస్మరించడం సరికాదని అన్నారు. వెంటనే పట్టణ ప్రాంతాల్లో ఉన్న భూమిలేని పేదలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేవరకొండ రోడ్డు నుండి మామిళ్లగూడెం మీదుగా నర్సింగ్ బట్ల రోడ్ వరకు డబల్ రోడ్ సీసీ వేయాలని డిమాండ్ చేశారు. అర్జున్ కాలనీలో ఉన్న పార్కు కు ప్రహరీ గోడ నిర్మించి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. సాగర్ రోడ్డు నుండి కొత్తపల్లి కాలువ కట్ట వరకు సెంటర్ లైటింగ్, డబల్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం నెల రోజులపాటు సంతకాల సేకరణ, ప్రజలతో గ్రూప్ మీటింగ్స్ ఏర్పాటు చేసి నెలాఖరులో జిల్లా కలెక్టరేట్ ముందు మహా ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం ,పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీమ్, పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, కుంభం కృష్ణారెడ్డి, భూతం అరుణ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, శాఖ సభ్యులు దండెంపల్లి యాదయ్య ,మారయ్య, సర్దార్ అలీ, విష్ణుమూర్తి, రామకృష్ణారెడ్డి, రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలి

- పరీక్షా ఫలితాల్లో అధిక మార్కులు సాధించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- గురుకుల పాఠశాల తనిఖీ



నవతెలంగాణ -కొండమల్లేపల్లి

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదిని, తరగతి గదులను, పాఠశాల ఆవరణను తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని వడ్డించాలని, పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రిన్సిపాల్ కు, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. విద్య నైపుణ్యాన్ని పరిశీలించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేటి నుండి జరగబోయే ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్ష రాసి అధిక మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా రాత్రి సమయంలో పెట్రోల్ నిర్వహించే విధంగా పోలీస్ వారికి తెలియపరిచేందుకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో బాలరాజు రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.



ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవ తెలంగాణ- నాగర్జునసాగర్

నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్థానిక బీసీ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను ఏర్పాట్లను పూర్తి చేశారు . ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులంతా కలిపి 354 మంది పరీక్షలు రాయనున్నారు. బీసీ గురుకుల కళాశాల పరీక్షా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 336 మంది పరీక్షలు రాయనున్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నేటి నుంచి 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసిందని, పరీక్షా కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు చేయనున్నట్టు ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాలలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్ , చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమికూడొద్దని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించాలని పేర్కొన్నారు.



పోటీ పరీక్షలపై అవగాహనా సదస్సు

నవ తెలంగాణ -క్లాక్ టవర్

స్థానిక నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న బీఏ, బీకామ్, బీజెడ్సీ, పీజీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు డిగ్రీ అనంతరం వివిధ విశ్వవిద్యాలయాలు నిర్వహించే ప్రవేశ పరీక్షలు, అదేవిధంగా కేంద్ర, ్ర రాష్ట్రస్థాయిలో అలాగే ప్రైవేటు లో గల ఉద్యోగ ఉపాధి అవకాశాలపై మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాలియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.మహమ్మద్ హసేన గ్రూప్ -1 మొదలుకొని, కానిస్టేబుల్ లాంటి ఉద్యోగాలకు, అలాగే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వారి ఉద్యోగాలకు సిలబస్ , రాత పరీక్ష విధానం, అదేవిధంగా వివిధ విశ్వవిద్యాలయాలు నిర్వహించే పీజీ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని నోటిఫికేషన్ల వివరాలను పరీక్ష విధివిధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సముద్రాల ఉపేందర్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. పరంగి రవి కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్. బత్తిని నాగరాజు , తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వెల్దండ శ్రీధర్ ,టీఎస్‌కేఎస్‌సీ కన్వీనర్ డాక్టర్. అనిల్ అబ్రహం జంతు శాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్. గంజి భాగ్యలక్ష్మి , వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ- నాగార్జునసాగర్

నందికొండ మునిసిపాలిటీలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి దేవరాజ్ కొద్దిరోజుల క్రితం వికారాబాద్ లో జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ క్రీడా పోటీల లో



మొదటి స్థానాన్ని సాధించి త్వరలో జమ్ముూ కాశ్మీర్లో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, పిఈటీ అరుణ తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ విద్యార్థి దేవరాజ్ మొదట వికారాబాద్ లో జరిగిన సబ్ జూనియర్ మీట్ లో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు .త్వరలో జమ్మూ కాశ్మీర్ లోజరిగే జాతీయస్థాయి పోటీల్లో కూడా అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలతో తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు .ఈ ఎంపిక పట్ల కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

ఏ ఒక్క గ్రామంలోనూ తాగునీటి సమస్య ఉండకూడదు

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలోనూ వేసవిలో తాగునీటి సమస్య ఉండకూడదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరధ, ఇరిగేషన్, ఎలక్ట్రికల్, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వేసవికాలంలో మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఎక్కడా కూడా తాగునీటి కొరత, విద్యుత్ కోతలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం దామరచర్ల మండలంలోని ఇండియన్ సిమెంట్, అంబుజా(పెన్నా) సిమెంట్ యాజ మాన్యంతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సిమెంట్ పరిశ్రమల పరిసరాల్లో ఉన్న ప్రతీ గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పరిశ్రమల యాజమాన్యంపై ఉందన్నారు. పరిశ్రమల పరిసరాల్లో ఉన్న గ్రామాలకు కావాల్సిన విద్యా, వైద్యం, మౌలిక వసతులు తమ సీఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామాలకు అందించాల న్నారు. అదేవిధంగా వాడపల్లి, ఇర్కిగూడెం, గణేష్‌పాడు, శూన్యపాడు గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామాల్లో తమ సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి గ్రామస్థులకు ఉచితంగా ఆర్‌వో వాటర్ పంపిణి చేయాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి వాడపల్లి మిషన్ భగీరథ ప్లాంట్‌ను సందర్శించి పరిసర గ్రామాల ప్రజలకు తాగునీటి కొరత లేకుండా నిత్యం నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శేషగిరిశర్మ, మున్సిపల్ కమీషనర్ యూసుఫ్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందుల్లేకుండా జాగ్రత్తలు తీసుకోండి

- సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి



నవతెలంగాణ -నకిరేకల్

వేసవి దృష్ట్యా గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా అవసరమైతే బోర్లను అద్దెకు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులను త్వరితగతిన చేయించాలని ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలని వారికి సూచించారు. గ్రామాలలో పన్ను వసూలు, కూలీలకు పనులు కల్పిస్తున్న తీరుపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఇన్చార్జి ఎం పి ఓ శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాధవి, ఏపీఓ రమణయ్య, గ్రామ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగుల రుణం కోసం ఇంటర్వ్యూలు

నవతెలంగాణ- నకిరేకల్

వికలాంగుల ఆర్థిక చేయూత కు నకిరేకల్ మండలానికి మంజూరైన ఒక యూనిట్ కోసం మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వికలాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 65 మంది వికలాంగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్చార్జి సిడిపిఓ అనురాధ, సూపర్వైజర్లు సునీత, భవాని, సూపరిండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

- 15 రోజుల్లో ఇద్దరు మృతి

నవతెలంగాణ -వేములపల్లి

కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి చెందిన పుట్టల జానయ్య (84) రోడ్డు దాటుతుండగా హైదరాబాదు నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు. చికిత్స నిమిత్తం నల్లగొండ తరలిస్తుండగా మృతి చెందినట్లు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

15 రోజుల్లో ఇద్దరు మృతి

మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు పెరగడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సర్వీస్ రోడ్ లేకపోవడం, రోడ్డు విస్తరణ చేపట్టకపోవడం స్థానిక ప్రజలకు శాపంగా మారింది. ఎన్నోమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు రోడ్డు విస్తరణ చేపట్టి ప్రమాదాలు నివారించాలని కోరినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రజలు పిట్టల్ల రాలిపోతున్న పట్టించుకునే వారు కరువాయ్యారని వాపోతున్నారు. గత నెల పుట్టల రాములు రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురై చనిపోయాడు. 15 రోజులు గడవకముందే మరొక ప్రమాదం చోటుచేసుకుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ప్రమాదాలు నివారించాలని, రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరుతున్నారు.

అంగన్వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ- నకిరేకల్

అంగన్వాడీ టీచర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జరిగే చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా నకిరేకల్ పోలీసులు అంగన్వాడీ టీచర్లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. అరెస్టు చేసిన వారిలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, ప్రతినిధులు చౌడోజు సుభాషిని, యాతాకుల అన్నపూర్ణ, ఒంటెపాక లలిత ఉన్నారు.



మిర్యాలగూడ : అంగన్వాడీ సమస్యల పైన రాష్ట్ర డైరెక్టర్, కమిషనర్ వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించుకోగా సిఐటియు జిల్లా నాయకులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, యూనియన్ నాయకురాలు బొందు పార్వతి, రాధబాయ్ లను మంగళవారం ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ అంగన్వాడి కేంద్రాలలో పది నెలల నుండి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్య ను వినతిపత్రం ద్వారా తెలియజేయాలనుకుంటే ముందస్తుగా నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. అరెస్టు లను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



నాంపల్లి : మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకు వెళ్తున్న తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులను అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మంగళవారం అంగన్వాడీ టీచర్లను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను ఆయాలని పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో ఎదుళ్ళ తెరిసా, కాసం వెంకటమ్మ, ఉన్నారు.

చందనపల్లి చెత్త డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవ తెలంగాణ -క్లాక్ టవర్

చందనపల్లి చుట్టూ గ్రామాలకు యమపాశంలా మారిన చెత్త డంపింగ్ యార్డ్ ను వెంటనే ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరుబాటలో భాగంగా చెత్త డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి నల్గొండ నియోజకవర్గ ప్రతినిధి అయిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి పుణ్యమా అంటూ చందనపల్లి, రామారాట, సూరారం, పానగల్లు, గ్రామాలకు శాపంగా మారిందని ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిని అనేకమంది అవస్థలు పడుతున్నారని అన్నారు. దారినబోయే పాదాచారులు వాహనదారులకు తీవ్రమైనటువంటి ఇక్కట్లు కలుగుతున్నాయని ఆక్సిడెంట్లు జరిగి ప్రాణాలు పోతున్నాయన్నారు. తీవ్రమైన పొగ, ఈగలు దోమలు, కుక్కలు, ఊపిరాడకుండా చేస్తున్నారన్నారు . అధికారులు పరిశీలన చేయాలతెలియజేశారు. ఎన్నికలలో చెత్త డంపింగ్ యార్డ్ ను తొలగిస్తామని వాగ్దానం చేశారన్నారు. సంవత్సరం దాటిన ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. చెత్త డంపింగ్ యార్డ్ తొలగించే వరకు సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు.. ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ మండల కమిటీ సభ్యులు ఉప్పుల గోపాలు, కొండ వెంకన్న, గ్రామ కార్యదర్శి గంగుల యాదయ్య ,పండుగ లింగస్వామి, రాములు, శ్రీనివాసు ,లక్ష్మయ్య ,వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవ తెలంగాణ - చండూరు



చండూరు మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనము, అంకురార్పణ, మంటపారాధన, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో, భక్తులు భారీసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.

వరలక్ష్మీ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-మునగాల

నాటి నుంచి నేటి వరకు అలుగూరి వరలక్ష్మీ కుటుంబం సీపీఐ(ఎం)కు అందించిన సేవలు మరువలేనివని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె సైదా అన్నారు. మండల కేంద్రానికి చెందిన వరలక్ష్మీ అంత్యక్రియలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరలక్ష్మీ కుంటుంబం క్రమశిక్షణతో పార్టీకి అంకితమై పని చేశారని కొనియాడారు. ఆమె మామ గారైన వీరనారాయణకు ప్రత్యేక చరిత్ర వుందన్నారు. జమిందారీ వ్యతిరేక పోరాటంలో పాల్గొని రైతాంగ ఉద్యమాలు నిర్వహించారని గుర్తుచేశారు. వరలక్ష్మి భర్త బుచ్చయ్య చారి వారి కుమారులు నిజాయితీగా కమ్యూనిస్టు పార్టీ సేవలందించం మరువలేనిదన్నారు. అంతకు ముందు వరలక్ష్మీ భౌతికాయాన్ని పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీ రాములు,రైతు సంఘం నాయకు లు మేదరమెట్ల వెంకటేశ్వరరావు స్టాలిన్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అంతిమయాత్ర కార్యక్రంలో సీపీఐ(ఎం) నాయకులు వెంకట రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శులు వెంకన్న, వినోద్, మహిళా సంఘం నాయకురాలు పిచ్చమ్మ, వెంకయ్య పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి అండ

- మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే అండ అని, వారి అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గద్దల శిరీష చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక వైట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రతి కార్యకర్త కు పదవుల పరంగా న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల సహకరంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి,పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్,రాంబాబు, పద్మనర్సయ్య యాదవ్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.





భూగర్భ జలాలు.. పాతాళానికి

- ఆగి ఆగి పోస్తున్న బోర్లు.. అడుగంటిన బావులు
- వేగంగా పడిపోతున్న భూగర్భ జలాలు
- నెలరోజుల్లోనే 4 మీటర్లకు పడిపోయిన నీటిమట్టం
- అత్యధికంగా వరి సాగే కారణం
- ఎండిపోతున్న వరి పొలాలు
- నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారుల సూచన

నవతెలంగాణ-చివ్వెంల

వేసవి ప్రారంభంలోనే ఎండలు మండుతున్నాయి. దీంతో రోజురోజుకు భూగర్భజలాలు అడుగంటి పంట పొలాలు ఎండిపోయి భూగర్భ జలాలు పాతాళానికి పడిపోతున్నాయి. రోజురోజుకూ భూగర్భ జలాలు అడుగంటుతుండడం ఆందోళనలకు గురి చేస్తోంది. జనవరిలో 4.89 మీటర్లలో నీరు ఉండగా నెలరోజుల వ్యవధిలోనే ఎనిమిది మీటర్ల లోతుకు వెళ్లాయి. దీంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. శ్రీరాంసాగర్ వరద కాల్వ కింద వార బందీ పద్ధతిలో నీరు వదులుతున్నారు. కానీ ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల్లోని చెరువులు, కుంటలు నింపే ప్రయత్నం చేయకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి.

జిల్లాలో తగ్గిన భూగర్భ జలాలు



ఆగి ఆగి పోస్తున్న బోరు

వ్యవసాయం చేయడానికి ముఖ్యంగా ఆయకట్టేతర మెట్ట భూములకు చెరువులు, బోర్లు, బావులే ఆధారం. చెరువుల్లో నీరు లేక బావుల్లో నీరు అడుగంటి మెట్టప్రాంతాల్లో పంటలు ఎండుతున్నాయి. జిల్లాలోని మోతె, ఆత్మకూర్ ఎస్, చివ్వెంల, పెనపహాడ్, సూర్యాపేట రూరల్, తుంగతుర్తి, నూతనకల్, నాగారం, తిర్మలగిరి, అర్వపల్లి, తదితర మండలాల్లో భూగర్భజలాలు అడగంటి పోయాయి. ఈ మండలాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తున్నది. గతంలో శ్రీరామ్ సాగర్ ద్వారా తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల పరిధిలోని చెరువులు, కుంటలు నింపేవారు. దీంతో వరద కాలువల్లో కూడా నీరు నిల్వ ఉండేది. ప్రస్తుతం వరద కాలువల్లో చుక్క నీరు లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడంతో నీరు నింపే పరిస్థితి లేదని అధికారులు వెల్లడిస్తున్నారు. దీంతో చెరువుల్లో నీరు లేకుండా పోయింది.

చెరువుల్లో తగ్గుతున్న నీటినిల్వ..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి వరద కాల్వ ద్వారా పెద్ద చెరువులతో పాటు చెరువులు, కుంటలు, వరద కాలువల్లో నీటిని నింపేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. నీటి నిల్వ పూర్తిగా తగ్గిపోయాయి. దీంతో బావులు, బోరుబావుల్లోకూడా నీరు అడుగంటి పోతున్నాయి. బోర్లు, బావుల నుంచి నీరు రావడం లేదు. జిల్లాలో అత్యధికంగా మోతె, ఆత్మకూర్, చివ్వెంల మండలాల్లో 23.15 మీటర్ల లోతుకు నీటి మట్టం పడిపోయింది.

శ్రీరాంసాగర్ కాల్వ వస్తుందనే ఆశతో పెరిగిన వరి సాగు

సూర్యాపేట జిల్లాలో రైతులు ఈ యాసంగిలో 2 లక్షల ఎకరాల్లో వరి, కొన్నిచోట్ల మొక్కజొన్న పంటను సాగు చేశారు. బోరు బావుల కింద అత్యధికంగా సాగు చేసినప్పటికి శ్రీరాంసాగర్ కాల్వ ద్వారా ఈ పంటలకు వార బంది పద్ధతిలో నీరు విడుదల చేస్తున్నారు. వరి పొలాలు పొట్ట దశలో ఉండగా నీటిని విడుదల చేయక సరైన నీరు అందక పంటలు ఎండిపోయాయి. కనీసం 20 రోజుల పాటు నీరు ఉంటే తప్ప పంట చేతికిరాదని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్చి 31 వరకు మాత్రమే సాగినీటిని విడుదల చేస్తామని చెప్పిన అధికారులు నీటిని విడుదల చేయక పోవడంతో పంటలు ఎండిపోయిన ఘటనలు కోకొల్లలు. కనీసం ఈ నెల చివరి వరకైనా నీటిని విడుదల చేసి పంట పొలాలను ఎండిపోకుండా కాపాడాలని రైతులు కోరుతున్నారు.

బోరు బండ్లకు పెరిగిన గిరాకి

భూగర్భజలాలు అడుగంటి పోవడంతో వరి సాగు చేసిన రైతులు పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయబావుల్లో పూడిక తీత, బోర్లలో మరికొన్ని పైపులు దించడం చేస్తున్నారు. భూగర్భజలాలు తగ్గిపోవడంతో బోరుబావులు, వ్యవసాయ బావుల్లో నీరు లేక ఎండిపోవడంతో పొలాలు నెర్రలు బారుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. విచ్చలవిడిగా బోర్లు వేసి రైతులు అప్పుల పాలవుతున్నారు. చివ్వెంల మండలంలోని మొగ్గయగూడెంలో పది గంటలు ఏకబిగిగా నీరు అందించే బావుల్లో ప్రస్తుతం చుక్క నీరు రావడం లేదని రైతులు వాపోతున్నారు. కొంత మంది రైతులు వరి పంట పొలాలను కాపాడుకునేందుకు ట్యాంకర్లతో నీటిని తెచ్చి పంట పొలాలకు పోస్తున్నారు. జిల్లాలోని ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలోని చివరి భూములకు నీరందక పంటలు ఎండి పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పొట్టదశలో ఉన్న వరి పొలాలను కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోనెలరోజులపాటు ఇదే తరహాలో ఎండలు తీవ్రంగా ఉంటే పంటలు పూర్తిగా ఎండిపోయి పెట్టుబడి కూడా రాదని తీవ్రంగా నష్టపోక తప్పదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

వేగంగా తగ్గుతున్న నీటిమట్టం

మార్చి నెలలో జిల్లాలో భూగర్భ జలాలు 11.6 మీటర్ల లోతులోకి పడిపోయాయి. మే నెల కల్లా 15 మీటర్ల లోతులోకి నీటి మట్టం పడిపోయే అవకాశం ఉంది. భూగర్భ జలాలు 15 మీటర్ల లోతులోకి పడిపోతే తాగునీటికి ఇబ్బందులు తలేత్తె అవకాశం ఉంది. మోటారు బోర్లు ఎత్తిపోతుండగా నీటి బావులు ఎండిపోతున్నాయి. దీంతో బోరు బావుల కింద వేసిన పంటల పొలాలు నీరు లేక బీటలు వారుతున్నాయి. జిల్లాలో మారుమూల గ్రామాలు తండాల్లో తాగునీటికి సమస్య ఎదురవుతోంది. రోజు రోజుకూ ఎండలు ముదరడంతో చెరువులు, కుంటలల్లో నీరు తగ్గుముఖం పడుతోంది. జిల్లాలో అధిక మొత్తంలో వరి సాగు చేయడంతో నీటి వాడకం అధికం కావడం వల్ల భూగర్భ జలాలు సైతం తగ్గుముఖం పట్టాయి. నెల వ్యవధిలోనే జిల్లాలో సరాసరిగా 4 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయి. నీటి వాడకం ఇదే విధంగా కొనసాగితే మే నెలలో డేంజర్ జోన్‌లోకి పడిపోయే అవకాశం ఉంటుందని దీంతో తాగునీటికి సైతం ఇబ్బందులు ఎదురవుతాయని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.

నెలలోనే 4 మీటర్లకు పడిపోయిన నీటిమట్టం

జిల్లాలో నెల వ్యవధిలోనే 3 మీటర్ల లోతుకు భూగర్భజలాలు పడిపోయాయి. జనవరిలో జిల్లాలోని అర్వపల్లి మండలంలో 7.82 మీటర్లు ఉండగా ఫిబ్రవరిలో 10.25 లోతులోకి వెళ్లాయి. ఆత్మకూర్ లో 6.84 నుంచి 10 మీటర్లకు, చివ్వేంలలో 4 నుంచి 7 మీటర్లకు పడిపోయాయి. ఈ లెక్కన నెల వ్యవధిలోనే 3 మీటర్ల అడుగుకు భూగర్భ జలాలు పడిపోయాయి.

అధిక వరి సాగు.. ముదురుతున్న ఎండలే కారణం

జిల్లాలో ఈ యాసంగిలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. వరి పంటను సాగు చేయడంతోనే భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. వరి పంటకు 1.2 హెక్టా మీటర్ల నీటి వినియోగం ఉంటే ఆరుతడి పంటలకు 0.6 హెక్టా మీటర్ల నీరు సరిపోతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో అధిక మొత్తంలో వరి సాగవటంతోనే భూగర్భజలాలు తగ్గుముఖం పడుతున్నట్లు సంబంధిత శాఖ అధికారులు వాపోతున్నారు. పంటల సాగుకే కాకుండా ఇతరేతర అవసరాలకు నీటి వినియోగం పెరిగింది. ఎండలు పెరుగుతుండడంతో నీటి వాడకం మరింత పెరుగుతోంది. నీటిని ఇదే విధంగా వాడినట్లయితే మేలో భూగర్భజలాలు మరింత లోతులోకి పడి పోయే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. దీంతో తాగు నీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంటుందని భూగర్భ జలాల నిపుణులు చెబుతున్నారు. నీటిని అవసరాన్ని బట్టి వినియోగించుకోవాలని కోరుతున్నారు.

4 బోర్లలో ఒకటే పోస్తుంది : వీరభద్రయ్య- రైతు, మొగ్గయగూడెం



నాకు 15 ఎకరాల భూమి ఉంది. నాలుగు బోర్లు, రెండు బావులు ఉన్నాయి. వీటితో 12 ఎకరాలు పొలం సాగు చేశాను. మూడు బోర్లు పోయడం లేదు. రెండు బావుల్లో చుక్క నీరు లేదు. మళ్ళీ 3 బోర్లు వేశాను. వీటికి ఒక లక్ష ఖర్చు పెట్టాను. పది ఎకరాల పొలం ఎండిపోవడంతో పశువుల మేతకు ఇచ్చాను. ప్రభుత్వం ఎస్సారెస్పీ కాల్వ నీటిని ఇస్తామని చెప్పడంతో సాగు చేశాను. రెండు తడులు పెడితే పొలం చేతికి వస్తుంది. అధికారులు పొలాలను పరిశీలించి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి.

6 బోర్లు వేపించాను.. ఒక్కదాంట్లోనూ నీరు రాలేదు: బయ్య వెంకన్న- రైతు, బండమీది చందుపట్ల



నాకు 6ఎకరాలలో వరి పొలం సాగు చేస్తున్నాను. రెండు బోర్లు మంచిగా పొసేవి. ఇప్పుడు నీళ్లకు ఇబ్బందిగా ఉంది. పంట చేతికివచ్చే సమయంలో బోర్లు తగ్గిపోయాయి. అప్పు చేసి 6 బోర్లు వేశా ఒక్కదాంట్లో కూడా నీరు రాలేదు.

నీటిని పొదుపుగా వాడి రీచార్జ్ చేయాలి: బాలు- సూర్యాపేట జిల్లా భూగర్భజల శాఖ అధికారి



సూర్యాపేట జిల్లాలో భూగర్భజలాలు ప్రతి వేసవి లాగానే అడుగంటాయి. గత సంవత్సరం జనవరి నుంచి ఈ సంవత్సరం ఫిబ్రవరి వరకు సరాసరి 3 మీటర్ల లోతులోకి నీటిమట్టం పడిపోయాయి. వరి విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో సాగుకు నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఎండలు ముదురడంతో భూగర్భ జలాలపై ప్రభావం పడుతుంది. భూగర్భ జలాల విషయంలో ప్రస్తుతం ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదు. ముందస్తు చర్యల్లో భాగంగా నీటిని పొదుపుగా వాడుకొని ఫారం ఫండ్స్, ఇంకుడు గుంతల్లో నీటిని రీచార్జ్ చేయాలి.



నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- పరీక్షలు రాయనున్న 16,948 మంది విద్యార్థులు
- ఒక్క నిమిషం నిబంధన ఎత్తివేత.. 5 నిమిషాలు అలస్యమైనా అనుమతి
- పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు: డీఐఈఓ ఆశోక్ కుమార్

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 25వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను ఇంటర్ బోర్డు అధికారులు పూర్తి చేశారు. మొత్తంగా 32 పరీక్ష కేంద్రాల్లో 12 ప్రభుత్వ పరీక్ష కేంద్రాలున్నాయి. 20 ప్రయివేటు కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 16,948 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. వీరిలో జనరల్ మొదటి సంవత్సరం 6,688 మంది, జనరల్ సెకండియర్ 6,666 మంది, ఒకేషనల్ ఫస్ట్ ఇయర్ 1,952, ఒకేషనల్ సెకండియర్ 1,642 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగనున్నాయి. ఉదయం 8:45 గంటలకల్లా పరీక్షా హాల్లోకి చేరుకోవాలని, 9 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. కాగా గతంలో ఉన్న 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం నిబంధనను ఎత్తివేశారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఐదు నిమిషాలు.. అంటే ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను అనుమతిస్తారు. అయినప్పటికీ విద్యార్థులు వీలైనంతగా ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

జిల్లాలో ఏ ఒక్క విద్యార్థి కూడా కింద కూర్చోకుండా బెంచీలపై కూర్చొని పరీక్షలు రాసే విధంగా ఏర్పాటు చేశారు. సూర్యాపేట పట్టణంలో 13 పరీక్షా కేంద్రాలు, కోదాడ పట్టణంలో 8, హుజూర్నగర్లో 2, తుంగతుర్తిలో 2, నెమ్మికల్లో 1, మట్టంపల్లిలో 1, నడిగూడెంలో 2, తిరుమలగిరిలో 2, నేరేడుచర్ల లో 1 మొత్తం 32 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయి. సిఎస్‌డివోలు విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని అధికారులు కోరారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో బస్సులు ఉండేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలన్నారు.

జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, 32 మంది చీఫ్ సూపరిండెంట్స్, 32 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను తోపాటు 850 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు సమీపంలో గల జిరాక్స్ షాపులను మూసివేయించి పోలీసుల భద్రత పరీక్షలను ఒకటి బందీగా పకడ్బందీగా నిర్వహించనున్నారు. విద్యార్థులకు వెసులుబాటు కల్పించేందుకు గాను పరీక్ష కేంద్రం లొకేషన్ గుర్తించేలా హాల్ టికెట్‌పై క్యూఆర్ కోడ్‌ను ఉంచారు.

వెబ్సైట్లో హాల్ టికెట్లు

హాల్ టికెట్లను ఇంటర్ బోర్డు ఇప్పటికే కాలేజీలకు పంపించింది. ఫీజు చెల్లించలేదని కారణంతో కళాశాలలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వడం లేదన్న ఫిర్యాదుల నేపథ్యంలో వెబ్సైట్లో హాల్ టికెట్లను అందుబాటులో ఉంచారు. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొని నేరుగా పరీక్షకు వెళ్ళవచ్చు. ఎవరి సంతకం అవసరం లేదని అంటున్నారు. హాల్టికెట్ లపై కళాశాల ప్రిన్సిపాల్ సంతకం కూడా అవసరం లేదు. ఫీజుల కోసం ఎవరైనా విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తే అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు.

సీసీ కెమెరాల మధ్య నిఘా

జిల్లాలోని 32 పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రశ్న పత్రాలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో తెరవడం, జవాబు పత్రాలను మూయడం జరుగుతుంది. ఇదంతా ఐదు రోజులకోసారి సీడీలలో భద్రపరుస్తారు.

విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

హాల్ టికెట్ లేకుండా పరీక్షకు అనుమతించరు. హాల్టికెట్లలో పొరపాట్లు ఉంటే సంబంధిత ప్రిన్సిపాల్ ద్వారా జిల్లా ఇంటర్ విద్యాధికారిని సంప్రదించాలి. జవాబు పత్రం 24 పేజీలు ఉన్నాయో లేదో ముందే చూసుకోవాలి. బార్ కోడ్, సబ్జెక్టు వివరాలు కూడా సరిచూసుకోవాలి. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, పేపర్లు పరీక్ష హాల్లోకి అనుమతించరు. కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్, ఒకరికి బదులు ఒకరు పరీక్ష రాస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు పూర్తి: డీఐఈవో అశోక్ కుమార్

ఇంటర్ పరీక్షలను జిల్లావ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహిస్తాం. ఇందుకుగాను 32 కేంద్రాలను ఏర్పాటు చేశాం. జిల్లా లో 16,948 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాలను నిరంతరం ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తాయి. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

ఎల్ఆర్ఎస్‌కు క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లింపులు




నవతెలంగాణ-సూర్యాపేట

ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు చెల్లింపులు చేయవచ్చని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో క్యూ ఆర్ కోడ్ లింక్ ను ప్రజలకు అందుబాటులో ఉంచిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎల్ ఆర్ ఎస్ పథకం ద్వారా తేదీ 26.8.2020 వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రూ.1000 చెల్లించిన వారు అప్పటి సెల్ నెంబర్ ఉన్నవారు క్యూ ఆర్ కోడ్ ద్వారా ఫీజ్ ఇంటిమేషన్ కు వెళ్లిన లబ్దిదారులు ఫీజు చెల్లించవచ్చునన్నారు. కోడ్ లింక్ ఓపెన్ అవ్వగానే లబ్ధిదారుని సెల్ ఫోన్ నెంబర్ ఫీడ్ చేసిన తరువాత ఓటీపీ వస్తుందని పేర్కొన్నారు.ఓటీపీ ని నిర్ధారణ చేసిన తర్వాత పేమెంట్ ఫీజ్ వివరాలను లింక్‌లో చూపిస్తుందని తెలిపారు. లింక్ ద్వారా డెబిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, ఇ పేమెంట్ ద్వారా లేదా ఆర్ టీజీఎస్ చలానా ద్వారా 25శాతం మినహాయింపు పొగా వచ్చే ఫీజు చెల్లించాల్సి వుంటుందని ఆయన వివరించారు. ఈ అవకాశం మార్చి 31 వరకు ఉంటుందని చెప్పారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'మంత్రి సహకారంతో అభివృద్ధి పనులు'

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోనే మూడో వార్డులో జరుగుతున్న డ్రైనేజీ పనులను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మంగళవారం పరిశీలచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డులో సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు. ఇప్పటికే 90 శాతం పైగా సమస్యలను పరిష్కరించానని మిగిలిన పనులను కూడా పూర్తి చేసి వార్డు ప్రజలకు మునిసిపాలిటీ పరంగా అందే అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు

హార్ట్ ఎటాక్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిలుకూరు

హార్ట్ ఎటాక్‌తో మండల కేంద్రానికి చెందిన కొడారు లక్ష్మయ్య(67) మృతి చెందిన ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మయ్య మంగళవారం తెల్లవారు జామున ఒకసారిగా హార్ట్ ఎటాక్ రావడంతో బంధువులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతిపట్ల పలువురు సంతాపం తెలిపారు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



నవతెలంగాణ-మోతె

ఉపాధి పని ప్రదేశంలో కూలీలకు సరైన వసతులు కల్పించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఉపాధి హామీ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మామిళ్ళగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి కూలీల పని ప్రదేశం సందర్శించి వారితో కొద్దిసేపు ముచ్చటించారు. త్రాగునీరు టెంటు వసతి కల్పించారా లేదా అని తెలుసుకున్నారు. ఎన్ని రోజులు పని చేస్తున్నారు, ఎన్ని డబ్బులు ఇస్తున్నారు, పని ఎంత చేస్తున్నారు, ఎంత దూరం చేస్తున్నారు అని తెలుసుకున్నారు. మామిళ్ళగూడెంలో 496 కార్డులు ఉన్నట్లు తెలుసుకున్నారు. 594 యాక్టివ్ పర్సన్ ఉన్నారని తెలుసుకున్నారు. ఈరోజు 160 మంది కూలీలు పనిలో ఉన్నట్లు చూశారు. మండల కేంద్రంలో కూలీలతో మాట్లాడారు. తర్వాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును సందర్శించి ఐదు లక్షలతో నిర్మించేఇందిరమ్మ ఇల్లు సందర్శించారు. ఇంటికి ఉపయోగించే సామాగ్రి చేసిన ఖర్చులు వివరాలతో కూడిన పట్టికను ఇంటి ముందు లబ్ధిదారుల సందర్శనార్థం ఉంచాలన్నారు. ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని నీళ్ల ఇంటికి బాగా కొట్టి క్యూరింగ్ చేయాలని అక్కడున్న మేస్త్రికి చెప్పారు తాసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో కొద్దిసేపు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రైతులు సాగు చేసిన ప్రతి ఎకరం పంటను ఎండకుండా చూస్తామన్నారు. యాసంగిలో రైతులు అధిక మొత్తంలో సాగు చేశారన్నారు. కొన్ని రోజుల్లో శ్రీరాంసాగర్ పంపించి పంటలను రక్షిస్తామన్నారు రైతులు బోర్ల కింద ఎక్కువ మొత్తంలో పంటలు వేసి నీరందిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ధరణిలో జరిగిన పనులు వివరాలు సమస్యలను ఆరాధించారు. ఆయన వెంట సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్, డిఆర్‌డిఎ అప్పారావు, స్పెషల్ అధికారి సీతారాములు, ఇన్చార్జి తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో అంజనేయులు, ఆరేలు మన్సురల్లి నిర్మల ఈసీ శ్రీహరి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

పాఠశాల ప్రిన్సిపాల్ మల్లయ్య

నవతెలంగాణ-తుంగతుర్తి





ప్రతివిద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో పాఠశాల విద్య మధురానుభూతులను మిగిలిస్తుందని శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తరగతి గదిలో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో తొలిమెట్టు పాఠశాల అని క్రమశిక్షణతో విద్యా విలువలను మెలకువలను ఉపాధ్యాయుల నుండి నేర్చుకొని ప్రతి ఒక్కరు మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎండి నజీర్, కె వెంకట గోపాల్, ఉపాధ్యాయులు జి లింగమూర్తి, సురేష్, అనిత, రాధ, స్వప్న, సరిత, ఉమ, మున్ని, పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మెన్ గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్



తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని అతని నివాస గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఎన్ఎస్‌యుఐ మండల కమిటీ సభ్యులు సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దరిపెల్లి వీరన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ మండల నాయకులు మూడ్ మోహన్ నాయక్, సాబాది వాసుదేవరెడ్డి, కలకోట్ల మల్లేష్, ఎందుకు బండపల్లి సాగర్ కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

రవన్న ఆశయ సాధనకు కృషిచేయాలి



నవతెలంగాణ-నూతనకల్

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కేంద్రకమిటీ మాజీ సభ్యులు, అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పిలుపునిచ్చినారు. మంగళవారం మండల కేంద్రంలో ఈనెల 11న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభకు సంబంధించిన గోడపత్రికలను బహిష్కరించి మాట్లాడారు. న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చ్ 11న ఉదయం 11 గంటలకు జడ్పీ సెంటర్ నుంచి భక్త రామదాసు కళా క్షేత్రం వరకు ప్రదర్శన అనంతరం జరిగే సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు దాసరి శ్రీనివాస్, గడ్డం శ్రీను,మహేష్,గడ్డం పాపయ్య, సందీప్ పాల్గొన్నారు.

అంగన్వాడీల అరెస్టు హేయమైన చర్య

నవతెలంగాణ-పాలకీడు

ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన అంగన్వాడీ టీచర్స్‌ను పోలీసులు సూర్యాపేట జిల్లాలోని వివిధ మండలాల్లో అరెస్టు చేయడం హేయమైన చర్యని సీఐటీయూ జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ టీచర్స్ వేతనాలు పెరగాలని, కూరగాయలు, గ్యాస్ సంబంధించిన డబ్బులు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన చేశారని, అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే, ప్రస్తుత శిశు సంక్షేమ మంత్రి సీతక్క హాజరై మద్దతు తెలిపారని గుర్తు చేశారు. ఆ డిమాండ్స్ పైనే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అక్రమంగా అరెస్టు చేయటం ఏంటని ప్రశ్నించారు. అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం స్పందించి, వేతనాలు పెంచాలని, టిఏ, డిఏ బకాయిలు ఇతరత్రా గ్యాస్ బిల్లులు కూరగాయ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన మండల కేంద్రంలో డిమాండ్ చేశారు.

శ్మశానవాటికకు ప్రహరీ నిర్మించాలని వినతి



నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న (వైకుంఠ దామం) శ్మశానవాటికకు ప్రహరీ నిర్మించాలని కోరుతూ ఎస్సీ కాలనీ ప్రజలు మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో బొడ్డు సురేందర్‌రావు ఆధ్వర్యంలో కలుసుకున్న వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ రిటైర్డ్ ఈఈ, కాంగ్రెస్ నాయకులు బొడ్డు సురేందర్‌రావు మాట్లాడుతూ స్మశాన వాటికకు ప్రహరీ లేకపోవడం వలన కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పొగ, దుమ్ము, దుర్వాసన వస్తుందని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు గాదెమల్లయ్య, బొడ్డు సాలయ్య, గాదె ఐలయ్య, మేడి శంకరయ్య, బొడ్డు శంకరయ్య, కొమ్ము వెంకటేశ్వర్లు, మేకల శ్రీరాములు, బొడ్డు శ్రీకాంత్, చిన్నపాక రవి, ఆకారపు మురళి, సండ్ల మల్లయ్య మేడి ధ్రువ తదితరులు ఉన్నారు.

ఎయిడ్స్ చికిత్స లేని వ్యాధి.. అప్రమత్తతే దానికి చికిత్స

నవతెలంగాణ-రామన్నపేట



ఎయిడ్స్ బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలి... చికిత్స లేని వ్యాధి ఎయిడ్స్.. అప్రమత్తతే దానికి చికిత్స అని ఐసీటీసీ కౌన్సిలర్ పెరిక సైదులు, రామన్న పేట క్లస్టర్ లింకు వర్కర్ మేడి ముకుంద అన్నారు.మండలకేంద్రంలో, ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో వైఆర్‌జీకేఎల్ డబ్ల్యూఎస్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ ఎయిడ్స్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కళాజాతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు తమ ఆటాపాట పిట్టకథలతో హెచ్ఐవీపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురక్షితం లేని సెక్స్‌ప్రాణాంతకమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్‌రాము, ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుండి సీపీఐ(ఎం) పోరుయాత్ర

- 27,28,29వ తేదీలలో తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి
- ఏప్రిల్ రెండవ వారంలో జిల్లా కలెక్టరేట్ ముందు 48 గంటల మహాధర్నా
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మార్చి 5 నుండి 30 వరకు ప్రజాసమస్యలపై సీపీఐ(ఎం) పోరుయాత్రను నిర్వహిస్తున్నట్లు ఆ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్ అన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో సమస్యలను అధ్యయనం చేస్తూ మార్చి 5 నుండి 30 వరకు సీపీఐ(ఎం) నాయకత్వం గ్రామీణ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరుయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఏర్పడి ఎనిమిదేండ్లవుతున్నా కనీసం జిల్లాలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకవర్గాలు విఫలమయ్యాయన్నారు.ముఖ్యంగా ఇప్పటికీ బస్వాపూర్ రిజర్వాయర్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, రిజర్వాయర్ పూర్తి చేయడం కోసం 300 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే తప్ప అది పూర్తి కాదన్నారు.రిజర్వాయర్ ద్వారా నీళ్ల కింది భాగానికి పంపిస్తే భూగర్భజలాలు పెరిగి రైతాంగానికి సాగునీరు అందుతుందన్నారు. గంధమల్ల రిజర్వాయర్‌కు నిధులు మంజూరయ్యాయని చెబుతున్నా ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన విషయంలో జిల్లా ప్రస్తావన లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ పునర్జీవం శుద్ధికరణలో ఎస్‌టీపీ పాయింట్లు ఎక్కడా ఏర్పాటు చేస్తారో గుర్తించలేదన్నారు. కనీసం జిల్లాలో నాలుగు పాయింట్లు అవసరమని తెలిపారు. పిలాయిపల్లి కాల్వ పై, ధర్మారెడ్డిపల్లి కాల్వపై సంగెం వద్ద నెమలి కాల్వ వద్ద ఎస్టీపీ నాలుగు చోట్ల పాయింట్లు పెట్టాలని సూచించారు. మూసీ ప్రక్షాళనకు నిధులు కోరడంలో కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావడంలో బీజేపీ కేంద్రమంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్రలో ఉందని విమర్శించారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తే కేంద్రం నుండి నిధులు వస్తాయని దీనిపై పాలక ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. బీబీనగర్ కేంద్రంగా ఉన్న ఎయిమ్స్‌లో ఇప్పటికీ పూర్తి స్థాయి వైద్యం అందడం లేదని పాలకుల నిర్లక్ష్యంతో ఏమ్స్ పనులు నత్తనడకన నడుస్తున్నాయని, ఎయిమ్స్‌ను ఎప్పుడు పూర్తి చేస్తారో తెలపాలని, ఎయిమ్స్‌పై అఖిలపక్ష పార్టీలతో సమావేశం జరపాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో సమస్యలు పెరిగాయని, ప్రజల వ్యక్తిగత సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, అనేక ప్రభుత్వ పథకాలు అమలు జరగడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని తెలిపారు.పోరుబాట ద్వారా వచ్చిన సమస్యలను మార్చి 27, 28, 29వ తేదీలలో తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి ఉంటుందన్నారు. ఏప్రిల్ రెండో వారంలో జిల్లా కలెక్టరేట్ ముందు 48 గంటల మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. జిల్లాలో అనేకచోట్ల పంటలు ఎండిపోయి రైతులు పెట్టుబడి పెట్టి ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వీరితో పాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్ ఉన్నారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లాలో 29 పరీక్షాకేంద్రాలు ఏర్పాటు
- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి

నవతెలంగాణ-భువనగిరి



మార్చ్ 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, మార్చి 6వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం జరిగే వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రమణి తెలిపారు. జిల్లాలో మొత్తం 29 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఆ కేంద్రాలకు ఇప్పటికే చీఫ్ సూపరింటెండెంట్లను, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌లను నియమించి వారికి ఇంటర్మీడియట్ బోర్డు సెక్రెటరీ సూచనల మేరకు కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేసి పరీక్షలను ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాలని ఆదేశించామన్నారు. ప్రతి కేంద్రానికి సిట్టింగ్‌స్క్వాడ్, రెవెన్యూ, పోలీస్ అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించినట్లు, పరీక్షలకు సంబంధించిన క్వశ్చన్ పేపర్ కేంద్రాలకు సంబందించిన పోలీస్‌స్టేషన్ స్టోరేజీలకు పంపించామని తెలిపారు. ప్రతి పరీక్షాకేంద్రంలో సీసీకెమెరా నిఘాలో నిర్వహించడం జరుగుతుందని, పరీక్షాకేంద్రాలకు ఎటువంటి మొబైల్‌ఫోన్లకు అనుమతి లేదన్నారు.పరీక్షాకేంద్రానికి 15 నిమిషాల ముందే చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి మానసిక ఆందోళనకు గురికావొద్దని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలపారు. ఎవరయినా మానసిక ఆందోళనకు గురైయితే టెలిమనస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 సంప్రదించాలని తెలిపారు.

జై బీమ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

జైబీమ్ ఆటో డ్రైవర్స్ వెల్పేర్ సొసైటీ నూతన కమిటీని అధ్యక్షులు గాయపాక పరమేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బుధవారం స్థానిక రహదారి బంగ్లాలో కమిటీ సమావేశం నిర్వహించారు.పాత పాలకవర్గాన్ని రద్దు చేసినట్టు ప్రకటించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.లీగల్‌అడ్వయిజర్‌గా న్యాయవాది నాగారంఅంజయ్య, గౌరవ అధ్యక్షులుగా పోత్నక్ ప్రమోద్‌కుమార్, గౌరవ సలహాదారులుగా, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్,రిటైర్డ్ ఎంఈఓ బండారు రవర్థన్, పడిగల ప్రతికూలం ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులుగా గాయపాక పరమేశ్వర్, ఉపాధ్యక్షులు తూముకుంట వెంకటేశం, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి సంతోష్ కుమార్, కోశాధికారి పాదం రమేష్, సహాయ కార్యదర్శి కట్ల కిషన్, కరకాల నరేష్, మంద వెంకటేశం, సంఘ సభ్యులు ఎండి చాంద్, ఎండి ఉస్మాన్, గుగ్గిళ్ళ వెంకటేశం, మంద గోవిందరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆటో డ్రైవర్స్‌కు అవగాహనా సదస్సు నిర్వహించి పలు కీలక అంశాలపై చర్చించారు.

'దేదీప్య'లో స్వపరిపాలన

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక దేదీప్య హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భంలో ప్రిన్సిపాల్ గా ఈరం తబస్సుం, వైస్ ప్రిన్సిపాల్‌గా అఖిల, డాక్టర్‌గా ఎంఏ రయ్యాన్,ఎంఈఓ బాలమల్లేశ్, డీఈఓగా వైశాలి, అడిషనల్ కలెక్టర్‌గా వైష్ణవి, కలెక్టర్‌గా ముస్కాన్, విద్యాశాఖ మంత్రిగా వాణిశ్రీ పాత్రలు పోషించారు.ఈ సందర్భంగా ఆ స్కూల్ కరస్పాండెంట్ టి. శేషగిరిరావు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను అలవర్చడమే కాకుండా, సమాజ సేవలో వారి బాధ్యతను అర్థం చేసుకునేలా చేస్తాయన్నారు. డైరెక్టర్ రంగారావు మాట్లాడుతూ "విద్యార్థులు భవిష్యత్తులో సమాజాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలంటే, చిన్న వయస్సులోనే వారి సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సెల్ఫ్ గవర్నమెంట్ డే ద్వారా విద్యార్థులు నిబద్ధత, క్రమశిక్షణ, సమర్థత వంటి విలువలను అభ్యసిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులందరి భాగస్వామ్యంతో విజయవంతంగా పూర్తయింది.



కాంగ్రెస్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వల్లనే గ్రామల్లో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదులకంటి రాజిరెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని మర్యాల గ్రామంలో సీసీరోడ్డు పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. గ్రామంలో ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్,మాజీ సింగిల్‌విండో చైర్మెన్ మోకు మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, నాయకులు ఈదులకంటిదయాకర్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి, బుగ్గ పట్ల గోపికృష్ణ, సురేందర్‌రెడ్డి, సంగిగణేష్, ఎల్లేష్,చక్రి, హలీమ్, అమరేందర్,రమేష్ పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని కేర్చిపల్లికి చెందిన కొల మల్లమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలు కావడంతో వారికి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.40వేల చెక్కును మంగళవారం కాంగ్రెస్ నాయకులు లబ్దిదారునికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మ వెంకటేష్,లోడే శ్రీకాంత్, ఏనుగు జంగారెడ్డి,శిలోజు నర్సింహ,కళ్లెం అచ్చిరెడ్డి,కొల ధశరథ,కందడి భూపాల్‌రెడ్డి,దయ్యాల ఐలయ్య, దొడ్డారపు పెంటయ్య,సిలోజు బుచ్చయ్య,కల్యారి పాపయ్య ,మద్దెల చంద్రయ్య, కందడి శ్రీనివాస్‌రెడ్డి, మద్దెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-రాజపేట

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 5వ తేది నుండి 25 వ తేదీ వరకు జరగనుండగా స్థానిక రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల కేంద్రానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చీఫ్ సూపరింటెండెంట్ వేణుప్రసాద్ తెలిపారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 86 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 126 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. విద్యార్థులంతా పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగా-రాజపేట

రాజపేట మండలం బంధువుల సబ్‌స్టేషన్‌లో ఈనెల 5వ తేదీన బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల బిగింపు ఉంటుందని,వినియోగదారులు సహకరించాలని ఏఈ చంద్రశేఖర్ తెలిపారు.

కలిసి నడుద్దాం..మూసీ సాగు నీరు సాధిద్దాం

- సర్వేల్ సదస్సులో రైతుసంఘం నాయకులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎట్లాంటి సాగునీటి వనరులు లేని చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాలకు మూసీ సాగునీరు సాధిద్దామని రైతు సంఘం నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని సర్వేలు గ్రామంలో శ్రీ ఆందోళన మైసమ్మ జల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతాంగసదస్సులో పలువురు రైతు సంఘం నాయకులు మాట్లాడారు. వరుసగా రెండేండ్లుగా వర్షాలు వెనుకపట్టు పడడంతో బోరుబావులన్నీ ఒట్టిపోయి రైతులు ఆర్థిక నష్టాలకు గురవు తున్నందున మూసీ జలాల సాధన కోసం కలిసి పోరాడుదామని నిర్ణయించుకున్నారు. మునుగోడు నియోజక వర్గానికి సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న ప్రాజెక్టు అలస్యం అవుతున్నందున అంతలోపు మూసీ జలాలు సాధించి వ్యవసాయానికి ఉపయోగించుకుందామని నిర్ణయించుకున్నామన్నారు. చర్లగూడెం ప్రాజెక్టు నుండి కృష్ణ నీళ్లు పూర్తిస్థాయిలో వచ్చాక మూసి జలాల వినియోగం ఆపేద్దామని అనుకున్నామన్నారు.ఈ సదస్సుకు చౌటుప్పల్ మండలంలోని చౌటుప్పల్,తంగడపల్లి, చింతలగూడెం,కైతాపురం,మల్కాపురం, నాగారం,పిపల్పహాడ్,ఆరెగూడెం, నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం,సర్వేలు,అల్లం దేవి చెరువు,కోతులాపురం,శేరిగూడెం, మహ్మదాబాద్,చిమిర్యాల,గుజ్జ,మల్లారెడ్డి గూడెం గ్రామాలకు చెందిన రైతులు రైతు సంఘం నాయకులు సుమారుగా 150 నుంచి 200 మంది హాజరయ్యారు.హాజరైన వారిలో 70 శాతం మంది మూసీ జలాలు సాధించి చెరువు కుంటలు నింపి వ్యవసాయాన్ని వృద్ధి చేసుకుందామని, ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుదామని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.మరో 30 శాతం మంది మూసి జలాల వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతాయని కృష్ణ నీళ్ల వచ్చే వరకు ఆగుదామని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.ఈ ప్రాంతానికి మూసీ నీళ్ల ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు.హయత్‌నగర్ మండలం కొత్తగూడెం నుండి పోచంపల్లికి వెళ్లే పిలాయిపల్లి మూసీ కాలువకు ఆనుకుని ఉన్న మైసమ్మ కట్ట నుండి 300 మీటర్లు మూసీజలాలు లిఫ్ట్ చేసినట్టయితే అక్కడ నుంచి గ్రావిటీ ద్వారా మల్కాపురం చెరువుకు నీళు వస్తాయన్నారు.మల్కాపురం చెరువు నుండి కైతాపురం చెరువు నింపినట్లయితే ఎల్లగిరి, ధర్మాజీగూడెం, చౌటుప్పల్ లింగారెడ్డిగూడెం,పంతంగి,రెడ్డిబాయి, ఆరెగూడెం గ్రామాలకు వస్తాయన్నారు. మల్కాపురం చెరువు నుండి చౌటుప్పల్ మండలంలోని నాగారం చెరువు నింపడం ద్వారా అక్కడి నుంచి తంగడపల్లిచెరువు, సిద్ధంగానే చెరువు నింపి అలుగు పోయించడం ద్వారా గుడిమల్కాపురం వాగుకు ఇరువైపులా ఉన్న గుడిమల్కాపురం,కోతులాపురం, మహ్మదాబాద్, చిమిర్యాల, నాగంవారి గూడెం,అల్లందేవిచెరువు,గొల్లగూడెం, సర్వేలు,శేరిగూడెం ,మల్లారెడ్డి గూడెం,గుజ్జ తదితర గ్రామాల భూగర్భజలాలు పెరిగి సాగునీటి ఇబ్బందులు తీరుతా యన్నారు. అందుకు కలిసి పోరాడుదామని, సాగు జలాలు సాధించుకుందామని నిర్ణయించుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆందోళన మైసమ్మ మూసి జల సాధన కమిటీ అధ్యక్షులు మెట్టు సుదర్శన్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి,అనంతరెడ్డి,కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, రైతుసంఘం నాయకులు దోనూరు నర్సిరెడ్డి,సురకంటి శ్రీనివాస్‌రెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి, శ్రీనివాసచారి, దోడ యాదిరెడ్డి, చాడ నరసింహ,మన్నె నర్సిరెడ్డి,మన్నె ఇంద్రసేనారెడ్డి,మల్లె పెళ ప్రముఖరెడ్డి,గుత్త శేఖర్‌రెడ్డి,ఎనుముల శంకర్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.



ఆర్‌బీఐ గుర్తింపు పొందిన సంస్థల్లోనే డబ్బు పొదుపు చేసుకోవాలి

- టీజీబీ బ్యాంక్ మేనేజర్ గీత

నవతెలంగాణ-మోత్కూర్



ఆర్‌బీఐ గుర్తింపు పొందిన సంస్థలలోనే డబ్బు పొదుపు చేసుకోవాలని టీజీబీ బ్యాంక్ మేనేజర్ గీత అన్నారు.సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజరు గీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలంటే ముందుగా వస్తున్న ఆదాయం నుండి పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు.ఆ పొదుపు ఆర్‌బీఐ గుర్తింపు పొందిన సంస్థలలో మాత్రమే చేసుకోవాలని,ప్రయివేట్ వ్యక్తులను గాని, సంస్థలను గాని, నమ్మి మోసపోవద్దన్నారు.వృథా ఖర్చులు చేయకుండా తమ కుటుంబ అవసరాల కోసం మాత్రమే డబ్బులు ఖర్చులు పెట్టుకుని మిగతా డబ్బులు పొదుపు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు స్వయం సహాయక సంఘాల నుండి తీసుకునే రుణాలు,ఆదాయ వనరులు పెంచుకునే విధంగా ఉండాలన్నారు.అనంతరం ఎస్ఎస్‌టీ కౌన్సిలర్ యుగంధర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా లేకాకుంటే జరిగే నష్టాలను గురుంచి వివరిస్తూ బ్యాంకులో ఖాతా తెరవడంతో కలిగే ప్రయోజనాలు,రుణాలు,సాధారణ భద్రత పథకాలు ఖాతాదారునికి లభిస్తాయని,18 ఏండ్లు ఉన్న ప్రతి ఒక్కరూ భద్రతా పథకాలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేష్, టీజీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, సీసీ లక్ష్మణ్, వీఏఓ రామనర్సయ్య, మంజుల,తదితరులు పాల్గొన్నారు.

ప్రీమియర్ ఎక్స్‌ప్లోజీవ్ కంపెనీలో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఉన్న ప్రీమియర్ ఎక్స్‌ప్లోజీవ్ కంపెనీ పరిధిలో మంగళవారం గడ్డికి నిప్పంటుకుని అంటుకొని అగ్నిప్రమాదం జరిగింది. హుటాహుటిన ఎస్సై నాగుల ఉపేందర్ చొరవతో ఫైరింజన్‌ను పిలిపించి మంటలను ఆర్పివేయించారు.ఈఘటనలో ప్రాణనష్టం జరగలేదు.



ఉద్యోగస్తులు భద్రతా విధానాలు పాటించాలి

- దివీస్ పరిశ్రమ వైస్‌ప్రెసిడెంట్ రామకృష్ణ

నవతెలంగాణ-చౌటుప్పల్



ఉద్యోగస్తులు తప్పకుండా భద్రతా విధానాలు, పద్ధతులు పాటించాలని దివీస్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ సూచించారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్‌లో జాతీయ భద్రతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పరిశ్రమ జీఎం బాలకిశోర్ సేఫ్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సేఫ్టీ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. భద్రతా విధానాలు పాటించాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫ్యాక్టరీలోనే కాకుండా ప్రతి ప్రదేశంలోనూ భద్రత విధానాలు పాటించాలన్నారు.హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్స్ జి.హేమంత్‌కుమార్, పి.శ్రీనివాస్‌రావు, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, భద్రత అధికారులు సాంబశివరావు, ఉమామహేశ్, సిబ్బంది, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరు నర్సిరెడ్డికి సన్మానం



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం జాల గ్రామతాజా మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డిని హైదరాబాద్ తన నివాసంలో కలిసి ప్రత్యేకశాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా నన్నూరి నర్సిరెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. రాజపేట మండలంతో ప్రత్యేకసంబంధాలు గల నన్నూరి నర్సిరెడ్డి టీడీపీలో అంచెలంచెలుగా ఎదుగుతూ టీటీడీ బోర్డు సభ్యులుగా నియమితులైన సందర్భంగా గుంటి మధుసూదన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

శ్రీపాల్‌రెడ్డి గెలుపు పట్ల సంబురాలు

నవతెలంగాణ-మోత్కూర్

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో పీఆర్టీయూ అధికారిక అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్‌రెడ్డి గెలుపొందడంతో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం విజయోత్సవాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి.గోపాల్‌రెడ్డి, ధర్మారపు వెంకటయ్య, ఇండ్ల రాంప్రసాద్, ఎదుల్ల సుధీర్ రెడ్డి మరియు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాదె వెంకటేశ్వర్లు, పసునూరు సుధాకర్, మహిళా ఉపాధ్యక్షురాలు. మర్రి జయ, మండల జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మోత్కూర్‌లో..

మోటకొండూరు: మండలకేంద్రంలో పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కే ఉమా శేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకేష్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల రమేష్ ,జిల్లా మహిళా కార్యదర్శి ఎంభవాని, జిల్లా కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, శ్రవణ్ కుమార్ ,మండల కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విశ్వరూపం, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఫొటోగ్రాఫర్ మిర్యాల రామకృష్ణ కుటుంబానికి మండల, జిల్లా, రాష్ట్ర ఫొటోగ్రాఫర్స్ యూనియన్ సహకారంతో రూ. 2,03,100 ఆర్థిక సాయాన్ని మంగళవారం యూనియన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమిడి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి హరి రెడ్డి, కోశాధికారి తునికి దశరథ, గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్, కీస దశరథ, రెడ్డప్ప, యజ్ఞమాచారి, కాటమరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి భాషమల్ల సంతోష్ కుమార్, మండల గౌరవ అధ్యక్షులు రుద్ర గణేష్, సలహాదారులు నాగటి యాదయ్య, మండల అధ్యక్షులు మేడబోయిన ఉపేందర్, ప్రధాన కార్యదర్శి నామిని అశోక్ బాబు, కోశాధికారి శ్రీకాంత్, కుటుంబ భరోసా ఇన్‌చార్జి గణేష్, మొగిలి రమేష్, నకిరేకంటి మహేష్ తదితరులు ఉన్నారు.



పరీక్షల సమయంలో సమయానుకూలంగా బస్సులు నడపాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పల్లెల నుండి పట్టణాలకు పరీక్షల సమయంలో సమయానుకూలంగా బస్సులను నడపాలని ఎస్ఎఫ్ఐ మండలకార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ విషయమై ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఇన్‌చార్జి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి 5 నుండి జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్షాకేంద్రాలకు సమయానుగుణంగా బస్సులు గ్రామాల నుండి పట్టణాల వరకు నడపాలని కోరారు.కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం ఉన్న రానట్టి పరిస్థితి ఉన్నదదన్నారు.పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా పరీక్షలు అయిపోయేంతవరకు అన్ని గ్రామాలకు పరీక్షల సమయానుకూలంగా మరిన్ని బస్సులు నడపాలన్నారు.అదేవిధంగా రోడ్లపై ఎక్స్‌ప్రెస్ ,ఆర్డినరీ బస్సులను ఆపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వరుణ్,నాయకులు నందు,అఖిల,గ్రీష్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

4

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సూర్యాపేట డీఎస్పీ రవికుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి చర్యలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్ సిబ్బందిపై ఉందనీ గుర్తు చేశారు. ఇసుక, రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న వారిని గుర్తించి చట్టపరంగా చర్య తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్, స్థానిక ఎస్సై మహేంద్రానాథ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వడదెబ్బపై అవగాహన కల్పించాలి



నవతెలంగాణ-అర్వపల్లి

వేసవి దృశ్య ప్రజలకు ముందస్తుగా వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కోటచలం సూచిన్నారు. స్థానిక ప్రాథమిక వైద్యశాలలో నిర్వహించిన ఆశ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అందుబాటులో ఉంటూ అవగాహన కల్పించాలని డిపో హెూల్డర్ ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఆశ కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించి కాన్పు అయ్యే విధంగా చూడాలని ప్రభుత్వ ద్వారా అందే పథకాల గురించి అవగాహన కలిగించాలని సూచించారు.ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే శాఖ పరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భూక్యా నగేష్ నాయక్, సామాజిక ఆరోగ్య అధికారి మాలోత్ బిచ్చు నాయక్, డీపీఎం సురేష్,సూపర్ వైజర్ లలిత,ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గన్నారు.

నీట్ ప్రవేశ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మే 4న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు పరీక్ష కేంద్రాల ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళ వారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలలను పరిశీలించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి వద్ద ఉన్న విపస్య పాఠశాల ,అలాగే మీర్ బాగ్ కాలనీలో ఉన్న నల్గొండ పబ్లిక్ పాఠశాలల్లో నీట్ పరీక్ష కేంద్రాల ఏర్పాటు కై మౌలిక వసతులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కాగా నల్గొండ జిల్లాలో 5 నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనుండగా , ఈ పరీక్ష కేంద్రాలలో నీట్ అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన టేబుల్స్, వెంటిలేషన్, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించగా, పట్టణంలోని ఎస్ పి ఆర్, నారాయణ ,అరబిందో తదితర పాఠశాలలను సైతం పరిశీలించాలని ఆర్ డి ఓ ను ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వై.అశోక్ రెడ్డి పై మూడు పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఇఓ భిక్షపతి, నీట్ పరీక్షల లైజనింగ్ ఆఫీసర్ పార్థసారథి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.



పౌష్టికాహార ఆహారంపై అవగాహనా శిబిరాన్ని ఏర్పాటు చేయాలి

గ్రామీణ ప్రాంత మహిళలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా గుడిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించిన సందర్భంలో ఎక్కువ మంది సిబ్బంది సెలవులో ఉండడం పై వారి సెలవు చీటీలను తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిధిలో శిశు మరణాల సంఖ్యను, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, వివిధ రకాల జబ్బులతో ఆసుపత్రికి వస్తున్న పేషంట్ల వివరాలను వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో రక్తహీనత ఉన్న మహిళలు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉండడం గుర్తించిన జిల్లా కలెక్టర్ ఎందుకు ఎక్కువ మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని డాక్టర్‌ను ప్రశ్నించగా ? పౌష్టికాహార లోపం కారణమని డాక్టర్ తెలిపారు. మహిళల్లో పౌష్టికాహార లోపం ఉన్నట్లయితే వారు వివిధ రకాల జబ్బులకు గురయ్యేందుకు అవకాశం ఉందని, అందువల్ల అలా కాకుండా గ్రామీణ ప్రాంత మహిళల్లో పౌష్టికాహారం పై అవగాహన కల్పించేందుకు అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రిలోని వివిధ వార్డులు, అన్ని గదులు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో పద్మ ,గుడిపల్లి తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని టీచర్స్ కాలనీలో మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాల్సిందిగా కోరుతూ మంగళవారం టీచర్స్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలోమున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్‌లో మొట్టమొదటి కాలనీ టీచర్స్ కాలనీ. ఈ కాలనీలో నాలుగు దశాబ్దాల తర్వాత ఒక కమిటీ ఏర్పడి కొన్ని మౌలిక అవసరాలు తీర్చుకోవడం మొదలు పెట్టింది. ఇటీవల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో ఒక ఆర్చ్ నిర్మాణం పూర్తి చేశారు. అలాగే ప్రభుత్వం 40 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మించింది. అలాగే ప్రజల భాగస్వామ్యంతో ఒక మినీ కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాలనే లక్ష్యంతో ఉంది. కాలనీలో మొత్తం మునిసిపల్ లేఔట్ స్థలాలు నాలుగు వరకు ఉన్నాయని అందులో ఏదైనా ఒక స్థలం కేటాయిస్తే మినీ కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడానికి అభివృద్ధి కమిటీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి స్థలం కేటాయించడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తాటి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ ఎన్ రాజు మున్సిపల్ కమిషనర్ను కోరారు. ఇదే విషయంపై స్థానిక ఆర్డిఓ కు కూడా వినతి పత్రం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

మానసికంగా వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు

నవ తెలంగాణ- నాగార్జునసాగర్

హాలియా లో శివాలయం గుడి ధర్మకర్త పిట్టల భవాని నీ మానసికంగా వేధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి డిమాండ్ చేశారు. హాలియా శివాలయం గుడి ధర్మకర్త పిట్టల భవాని గుడిలో ఉన్న సమయంలో కొంతమంది అక్కడకు వచ్చి విపరీతంగా టార్చర్ చేసి గుడి నుండి బయటికి వెళ్లాలని గొ డవ చేయడంతో మన స్థానానికి గురైన భవాని అక్కడున్న నాగార్జునసాగర్ ఎడమ కాలువలో దుకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం జరిగింది.అదే సమయంలో అక్కడ ఉన్న కొంతమంది కాపాడి అంబులెన్స్ లో సాగర్ కమల నెహ్రూ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా చికిత్స పొందుతుంది .ఆ విషయం తెలుసుకొని అక్కడకు వెళ్లిన ఐద్వా బృందం జిల్లా అధ్యక్షురాలు పోలే పోయిన వరలక్ష్మి మాట్లాడుతూ భవానిని గుడి విషయంలో కొంతకాలం నుండి వేధిస్తున్న పూజారి ఇంకా కొంతమంది మానసికంగా వేధించడంతో టార్చర్ కి తట్టుకోలేక కాలువలో దూకి ఆత్మహత్య యత్న చేసింది. భవానిని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న పూజారిని మరియు ఆత్మహత్య ప్రయత్నానికి కారణమైన వారి పై చర్యలు తీసుకోవాలని కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనలక్ష్మి ,హాలియ మండల ఉపాధ్యక్షురాలుకవితా తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-మునగాల

నర్సరీ నిర్వాణలో ఏలాంటి లోపాలు లేకుండా చూడాలని డిప్యూటీ సిఈఓ మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు.మంగళవారం మండలంలోని కృష్ణ నగర్, గణప వరం, మునగాల గ్రామ పంచాయి తీలలోని ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్ తో కలసో నర్సరీ నిర్వ హణను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలలో నూరు శాతం మొక్క లను కాపాడాలని సూచించారు. బరాఖత్ గూడెంలో రోడ్డు నిర్మాణం పని ప్రదేశాల్లో మస్టర్ నిర్వహణ పరిశీలించారు. కూలీలకు 300రూపాయలు కూలీ రేటు వచ్చేవిధంగా పనిచేయాలన్నారు. గణపవరంలో ఈజీఎస్ పనులు పశువుల పాక నిర్మాణాలు పరిశీ లించి 4రోజులలో పని పూర్తి చే యాలని లబ్దిదారుల దృష్టికి తెచ్చారు. అనంతరం ఎంపిడిఓ కా ర్యాలయంలో ఈజీఎస్ స్టాఫ్ పం చాయతీ కార్యదర్శుల తో సమా వేశం నిర్వహించి ఉపాధిహామీ పనులు జీపిలలో 100 మంది కూలీలతో పనిచేయించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గురించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ దారా శ్రీని వాస్, ఎపిఓ శైలజ,మిషన్ భగీరథ ఎఇఇ అనిల్ పాల్గొన్నారు.

9న మహిళా హక్కులపై సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా న్యాయవాదుల సబ్ కమిటీ ఐలూ ఆధ్వర్యంలో ఈ నెల 9న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహిళా న్యాయవాదుల హక్కులపై నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ హాల్‌లో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.అనంతరం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మాట్లాడారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు.చట్టపరంగా మహిళలకు ఉన్న హక్కులను సమీక్షించి, మరిన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చట్టసవరణలు చేయాలని పేర్కొన్నారు.2019 తర్వాత తెలంగాణ బార్‌కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న మహిళా న్యాయవాదులందరికి హెల్త్ కార్డు ఇవ్వాలన్నారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు జస్టిస్‌రాధారాణి, జస్టిస్ రజిని, చంకీరాజ్, ఐలూ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సీహెచ్.శైలజ, రాష్ట్ర కన్వీనర్లు హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, ఐలు జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.ఖయ్యుమ్, మహిళా న్యాయవాదులు అల్లి స్వాతి, వనజ, శ్రీశైలం, జంగయ్య, శంకర్, రాఘవేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అర్హులకు రేషన్‌కార్డులు, ఇండ్లస్థలాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ -క్లాక్ టవర్

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. ఈరోజు సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా కనగల్లు మండలం జి ఎడవెల్లి గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్నా 2500 ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పేదలకు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇండ్ల స్థలం ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని, ఇందిరమ్మ అభయ హస్తం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూరిందని ఉపాధి కార్డు ఉన్న భూమిలేని నిరుపేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నట్టు వేలాది మంది ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యురాలు ఎండి సుల్తాన మమత అలివేలు గంటప్ దుర్గమ్మ కొరివి శంకరమ్మ మానుపాటి బుచ్చమ్మ కలమ్మ సుజాత భోగరాజు నాగమ్మ పి సునీత నిర్మల తదితరులు పాల్గొన్నారు.

యువత సామాజిక స్పృహ పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



నవతెలంగాణ - నాంపల్లి

యువత సామాజిక స్పృహ పెంపొందించుకోవాలని, రాజకీయాల్లో ఉండే ప్రతిఒక్కరు బాధ్యతగా సామాజిక సేవ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. రాజ్ గోపాల్ రెడ్డి తన మాతృ మూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం లో మూడు విడతలు ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 453 మంది కి ఉచిత కంటి ఆపరేషన్ లు చేయించారు.ఈ నెల 9 వ తేదీ ఆదివారం రోజున నాంపల్లి మండల కేంద్రంలో నాలుగవ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న విజయవంతం చేయాలని సోమవారం మండలానికి చెందిన నాయకులతో హైదరాబాద్ లోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో ఉండే ప్రతిఒక్కరు సామాజిక సేవ అలవరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి, నాంపల్లి మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, పూల వెంకటయ్య, కొమ్ము బిక్షం, అంగిరేకుల పాండు, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహిస్తామని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ,కార్మిక వర్గాలకు నిధులు కేటాయించలేదని అవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగ యువతకు బడ్జెట్లో మొండి చేయి చూపారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య,మండల కమిటీ సభ్యులు ధర్మాపురం దేవయ్య ,ఆర్ సత్యనారాయణ, సిహెచ్ సత్యనారాయణ, విజయ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

అక్రమంగా చేసిన పౌతీని రద్దు చేయాలి ధర్నా



- అక్రమ పౌతీ వివరాలివ్వకుండా 2023 జనవరి నుండి తిప్పించుకుంటున్న అధికారులు
- తహసీల్దార్ కార్యాలయంలో ఇలాంటివి సంఘటనలు ఇంకెన్నో...?
- రెండు రోజుల్లో పూర్తి వివరాలు అందజేస్తాం
- డిప్యూటీ తహసీల్దార్ నీలిమ

నవతెలంగాణ-గుండాల

మండలంలోని నూనెగూడెం గ్రామంలో చనిపోయిన వ్యక్తి వారసులకు బదులుగా వేరే వ్యక్తులను వారసులుగా చూపించి 0-32 గుంటల భూమిని అక్రమ పౌతి చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది.ఆ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఈ అక్రమ పౌతీని రద్దు చేసితమకు న్యాయం చేయాలంటూ రామకిష్టయ్య వారసులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అక్రమ పౌతికి సంబంధించిన వివరాలు ఇవ్వాలంటూ డిప్యూటీ తహసీల్దార్ నీలిమకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రామకిష్టయ్య వారసులు మాట్లాడారు.గుండాల రెవెన్యూ శివారులోని నూనెగూడెం గ్రామంలో సర్వే నెంబర్ 450 లో 0-08 గుంటలు,451లో 0-15 గుంటలు,200లో 0-09 గుంటల భూమి కప్పరి రామకిష్టయ్య పేరున కలిగి ఉన్నాడన్నారు.ఆయన 2017లో మృతి చెందాడన్నారు.ఆయనకు ఇద్దరు కుమారులు కప్పరి సత్యనారాయణరెడ్డి,కృష్ణారెడ్డి కుమార్తె ఇందిరమ్మ ఉన్నారన్నారు.వీరికి పౌతీ చేయాల్సిన భూమిని వారికి బదులుగా మలిపెద్ది రజిత పేరున సర్వే నెంబర్ 450లో 0-08 గుంటలు,451లో 0-15 గుంటలు, మలిపెద్ది సంజీవ రెడ్డి పేరున సర్వేనెంబర్ 200 లో 0-09 గుంటల భూమిని ఆయన వారసులుగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పౌతీని చేశారు.అక్రమ పౌతీ వివరాలు ఇవ్వాలని 2023 జనవరి 29న దరఖాస్తు చేసుకున్న వివరాలు ఇవ్వడం లేదని,అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు.అధికారులు కార్యాలయం చుట్టూ తిప్పించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల చనిపోయిన వ్యక్తి పేరిట ఉన్న భూమిని మరొకరితో రిజిస్ట్రేషన్ చేసిన సంఘటన మరువక ముందే మళ్లీ చనిపోయిన వ్యక్తి వారసులకు బదులు ఇతరులకు పౌతి చేసిన ఇంకో సంఘటన వెలుగులోకి రావడంతో గుండాల తహసీల్దార్ కార్యాలయంలో ఇలాంటి సంఘటనలు ఇంకెన్నో...? జరిగి ఉండవచ్చు అంటూ మండల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.రిజిస్టర్‌లో వివరాలు కూడా రాయలేదని,పౌతికి సంబంధించిన ఫైలు అధికారులే మాయం చేశారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

రెండ్రోజుల్లో పూర్తి వివరాలు అందజేస్తాం: డిప్యూటీ తహసీల్దార్ నీలిమ

తహశీల్దార్ ప్రస్తుతం సెలవులో ఉన్నారు. ఈ సంఘటనవిషయం సోమవారం నా దృష్టికి వచ్చింది.విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రెండ్రోజుల్లో పూర్తి వివరాలు తెలియజేస్తా.

11న కలెక్టరేట్ వద్ద పాడి రైతుల ధర్నా

- రూ.85 కోట్ల పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలి
- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరిబాలరాజు



నవతెలంగాణ భువనగిరి కలెక్టరేట్

మదర్‌డెయిరీ ఆస్తులను అమ్మొద్దని, పాల రైతులను ప్రభుత్వం గ్రాంట్స్ ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ కోరారు. మంగళవారం భువనగిరి మండలంలోని నందనం, అనాజిపురం గ్రామాలలోని పాల సహకార సంఘాల వద్ద పాల రైతుల ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. జిల్లా పరిధిలోని మదర్‌డెయిరీకి చెందిన పాల రైతులకు 6 పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని,విజయడెయిరీకి చెందిన పాల రైతులకు అక్టోబర్,నవంబర్,ఫిబ్రవరికి సంబంధించిన 2 బిల్లులు మొత్తం 4బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మదర్‌డెయిరీ పరిధిలోని 24చిల్లింగ్ సెంటర్స్ 435 పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాలు సుమారు 50,000 వేల కుటుంబాల ద్వారా రోజుకు 1,15000 లీటర్ల పాలను సేకరిస్తున్నారని తెలిపారు. విజయడెయిరీ పరిధిలో 5000 వేలకు పైగా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల నుండీ సుమారు 70,000 కుటుంబాల ద్వారా రోజుకు 3,50,000 లీటర్ల పాలను సేకరిస్తున్నారని, మదర్‌డెయిరీ పరిధిలో పాల రైతులకు రూ.25 కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు.రూ.34కోట్లను సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందన్నారు.నష్టాల్లో నడుస్తున్న సంస్థను గట్టెకించాలంటే సంస్థ ఆస్తులను అమ్మి అప్పులు తీరుస్తామని మదర్‌డెయిరీ చైర్మెన్‌ను ప్రకటించడం అన్యాయమన్నారు.ఈ రెండు సంస్థలు రూ.85 కోట్ల పెండింగ్ పాలబిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పాల రైతులకు గ్రాంట్స్ ఇచ్చి ఆదుకోవాలని మార్చి 11న భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే పాల రైతుల ధర్నాలో వెలదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ నీటిసంఘంచైర్మెన్ గునుగుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేట్ సంస్థలను ప్రోత్సహించడం విదేశాల నుండి పాలను, పాల పొడిని దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ పాల రైతులు నష్టపోతున్నారన్నారు.విదేశీ పాల దిగుమతుల మీద టాక్స్‌లు పెంచి పాల ఉత్పత్తులను ఆపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం చైర్మెన్ ఏదునూరి మల్లేశం, ఏదునూరి నరేష్, పి.అంజయ్య, పాలసంఘం కార్యదర్శి తోటకూరి మల్లేశం, పి.వెంకటేష్, బి.సాంబయ్య, రాయపురం రాజు, పి.జహంగీర్ పాల్గొన్నారు.

వటపత్రశాయిగా యాదాద్రీశుడు

- కొనసాగుతున్న గుట్ట బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం లక్ష్మీనరసింహస్వామి వటపత్రశాయి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చాడు .ఉదయం నిత్య ఆరాధనలు అనంతరం వటపత్రసాయి అలంకార సేవలో అలంకరించి ఆలయ అర్చకులు అర్చకబృందం పారాయణుకులు అత్యంత వైభవంగా ఆలయ తిరువీధుల్లో స్వామివారిని ఊరేగించారు.భగవానుడు వివిధ అవతారాల్లో ఈ లోకంలో అవతరించి భక్తకోటిని సంరక్షించే తీరు ఎంతో విలక్షణమై ఉన్నదని వటపత్రసాయి అనగా మర్రి ఆకుపై పవళించిన పరమాత్మ యొక్క బాల ముకుంద స్వరూపం అని అర్చకులు వివరించారు.ఉత్సవాల లో భాగంగా సాయంత్రం ఏడు గంటలకు హంస వాహనసేవలో లక్ష్మీ నరసింహ స్వామిని అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి ఈవో ఏ భాస్కరరావు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

కొనసాగుతున్న ధార్మిక మహాసభలు



ఉత్సవాలు భాగంగా ధార్మిక మహాసభలు ఘనంగా కొనసాగుతున్నాయి .రాయగిరి చెందిన రామభక్త భజన మండలితో భజన,రామంతపూర్ చెందిన సాయిబాబా సేవా సమితితో భజన,ఆస్థాన విద్వంసులతో మంగళ వాయిద్యం,వైదిక ప్రార్థన హైదరాబాద్ చెందిన విజయకుమార్చార్యతో ఉపన్యాసం కొనసాగింది.ఒంగోలుకు చెందిన వేదవతి భగవతారినితో హరికథ బోనగిరి చెందిన సిరి కూచిపూడి వారితో కూచిపూడిత్యం,వేములవాడ చెందిన రఘునందన్‌తో భక్తి సంగీతం నిర్వహించారు .సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రముఖ సినీ సంగత దర్శకులు మాధవ పెద్దిసురేష్ భక్తి సంగీత విభావరి భక్తులను అలరించింది.బ్రహ్మోత్సవ రోజుల్లో కొండపైన నీలిమ హాస్పిటల్ వైద్యులతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ జిల్లాకేంద్రంలోని పెద్ద బండ పట్టణానికి చెందిన కల్లుగీత కార్మికుడు కొత్త అశోక్ కుమార్ ప్లంబర్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు మృతిచెందాడు. మృతుని కుటుంబ స్థితిని కేజీకేఎస్ నల్గొండ అధ్యక్షులు కొండా వెంకన్న కేఏఎస్ఏ సంస్థ స్థానిక ప్రతినిధి నాతి గణేష్ వివరించారు. ఆ సంస్థవారు స్పందించి మృతుని కుటుంబానికి రూ. 20వేల ఆర్థిక సాయం మంజూరు చేయగా మృతుని భార్య కొత్త స్వప్నకు బుధవారం కేఏఎస్ఏ ప్రతినిధి బల్లూరి వెంకన్న ,కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, సొసైటీ అధ్యక్షులు మొగుళ్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికుల సొసైటీ ఉపాధ్యక్షులు కొత్త సోమలింగం, సముద్రాల మల్లికార్జున్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదే నర్సింహా బొల్లు రవీందర్ కుమార్, కొత్త వెంకటేశ్వర్లు, నల్ల శ్రీనాథ్, కొత్త గణేష్, రాములు, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

మీ సేవలో ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మీసేవలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.మంగళవారం జిల్లాలోని మీసేవ నిర్వాహకులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి మీసేవ అని అన్నారు. ఇందులో భాగంగా వికలాంగుల కొరకు నూతనంగా వచ్చిన యూనిక్ డిజేబులిటీ ఐడెంటిటీ కార్డు పోర్టల్‌పై చర్చించారు. వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని, అదనపు రుసుము వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మీసేవ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయికుమార్, జిల్లాలోని మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రజాభివృద్ధి కోసం పనిచేసేది కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం(ఆధ్వర్యంలో ప్రజాపోరు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలో హిందూత్వ శక్తులను ఎదిరించి.. ప్రజాభివృద్ధి కోసం పనిచేసేది, ప్రజల సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన ఆ పార్టీ మిర్యాలగూడ మండల కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ నాయకత్వంలో నడుస్తున్న ఎన్.డి.ఏ కూటమి అరాచక శక్తులను ఎంకరేజ్ చేస్తుందని విమర్శించారు. పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ఎన్‌డిఏ కూటమి కులం, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను పెంచుతోందని విమర్శించారు. కింది నుంచి పై వరకు ప్రతి సంస్థలో, ప్రభుత్వ శాఖల్లో ఆర్‌ఎస్‌ఎస్ అనుచరులను చొప్పించి.. ప్రస్తుత రాజ్యాంగాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతూ నిరుద్యోగ సమస్యను పెంచుతోందని, మరోవైపు నిత్యావసర సరకుల ధరలను పెంచుతూ ప్రజలను ఆకలితో అలమటించేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం సిపిఎం ప్రజాపోరు కార్యక్రమం అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల నాయకులు పిల్లుట్ల సైదులు, కందుకూరు రమేష్ బాబు, చానగని సైదమ్మ, గోవిందా రెడ్డి, పాదిలా శ్రీను,చౌగాని వెంకన్న,కన్నెకంటి రామకృష్ణ, నంద్యాల వేణుదర్ రెడ్డి,ఉన్నం వెంకటేశ్వర్లు, బొగ్గారాపు కృష్ణయ్య, కోన్ రెడ్డి వెంకటరెడ్డి,మంగ, జిల్లా నగేష్,తదితరులు పాల్గొన్నారు.



న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



చూక్కా లక్ష్మీబాయమ్మ స్టేట్ లేవల్ మ్యాథ్స్ , సైన్స్ ఒలంపియాడ్ లో న్యూ విజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బి. అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 10వ తరగతి విభాగంలో పాదూరి శ్రీనిధి రాష్ట్రస్థాయి 20వ ర్యాంక్, 7వ తరగతి విభాగంలో చందా చంద్రశ్రీ నందన్ రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్, 6వ తరగతి విభాగంలో కంచరకుంట్ల సంప్రీతి రాష్ట్రస్థాయి 4వ ర్యాంక్, 8వ తరగతి విభాగంలో బానోత్ మోహన్ రాష్ట్రస్థాయి 5వ ర్యాంక్, 4వ తరగతి విభాగంలో టి. నక్షత్ర రాష్ట్రస్థాయి 6వ ర్యాంక్, 9వ తరగతి విభాగంలో ఏరుకొండ కృత్విక రాష్ట్రస్థాయి 7వ ర్యాంక్ లు సాధించారని తెలిపారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సీ ఎల్ బి అవార్డు కౌన్సిల్ ఆధ్వర్యంలో షీల్డ్ లు, సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎండిన వరిచేలకు నష్టపరిహారమివ్వాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఎండిపోయిన వరిచేలన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి వచ్చే కాల్వపనులను త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని అప్పాజీపేట గ్రామంలో ప్రజా పోరు లో భాగంగా ఎండిపోయిన పొలాలను, ఆగిన కాల్వ పనులను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి అప్పులు తెచ్చి పంటలు వేశారు భూగర్భ జలాలు అంతరించడంతో రైతుల పంటలు చేతికొచ్చే ముందు నిట్ట నిలువున ఎండిపోయి రైతులు మనోవేదనకు గురవుతున్నారన్నారు. అలాంటి రైతులను గుర్తించి ఎండిన పొలాలకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ఓరుగంటి పాండు పోషబోయిన బిక్షం లింగయ్య బొడ్డుపల్లి నగేష్ పోషబోయిన యాదయ్య ఓరుగంటి వెంకన్న కాసర్ల యాదయ్య పోషబోయిన ఆంజనేయులు సైదులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రతిఒక్కరూ విద్యార్థి దశలోనే ఉన్నతలక్ష్యాలను ఎంపిక చేసుకొని,క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని,భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని ప్రధానోపాధ్యాయులు పగిడిపల్లి నిర్మలజ్యోతి అన్నారు.మండలంలోని మర్యాల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేసిన విధానం పలువుర్ని ఆకట్టుకుంది.విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే,ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెంచడం కోసమే స్వపరిపాలన దినోత్సవం ఏర్పాటు చేసుకున్నామన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ మినిస్టర్‌గా హృతిక్, జిల్లా పరిషత్ చైర్మెన్‌గా ఉమ,ఎమ్మెల్యేగా బన్నీ, కలెక్టర్‌గా రోహిత్, డీఈవోగా సతీష్, డిప్యూటీడీఈఓగా అఖిల, ఎంఈఓగా ఉజ్వల, ప్రధానోపాధ్యాయులుగా గౌతమీ, మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఉపాధ్యాయులు శ్రీకాంత్, స్వరూపరాణి, సిద్దులు, రాజు, ముఖిద్, రవీశ్వర్, సుజాత,శోభ, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ, భవాని, పాల్గొన్నారు.



సైన్స్ డే ఉత్సవాల్లో సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మోత్కూర్

నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని విజ్ఞానవర్ధిని సంస్థ నిర్వహించిన మండలస్థాయి సైన్స్‌డే ఉత్సవాలలో సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు పలు విభాగాల్లో తమ ప్రతిభను చాటి బహుమతులను గెలుచుకున్నారు ఈ సందర్భంగా వ్యాసరచన విభాగంలో జి. రుచిత ప్రథమ, పద్యపఠన విభాగంలో కే.పౌర్ణమి ప్రథమ, పి.మైత్రి తృతీయ, పాటల పోటీ విభాగంలో ఎస్.శ్రీనిధి, ఎల్.బన్ను ప్రథమ, వేషధారణ విభాగంలో పేయ్ ప్రేమ్చంద్ ప్రథమ, జి నికిత తృతీయ, డ్రాయింగ్ విభాగంలో కె.ప్రేమ్‌కుమార్ ద్వితీయ,ఎస్.అబిగేల్ తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. సైన్స్‌డే రోల్ ప్లే విభాగంలో కూడా ప్రథమ బహుమతిని సాధించుకున్న వివిధ విభాగాలలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఎం. తానయ్య, పాఠశాల సైన్స్ టీచర్స్ ఎస్.కృష్ణ, ఎం.లుర్దు మేరీ, వి.లక్ష్మీ భవాని,ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దని, ఉన్నత విద్యనభ్యసించి మంచి మార్గంలో ముందుకు నడవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. అభ్యాస్ టెక్నో విద్యాసంస్థల తొమ్మిదవ..పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే నుమంగళారం పట్టణంలోని టిఎస్ఆర్ గార్డెన్స్ లో చైర్మెన్ వంగాల నిరంజన్ రెడ్డి-పుష్పాలత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చైర్మెన్ నిరంజన్ రెడ్డి పుష్పలతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ఉన్నత విద్య ను అభ్యసించి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు.పాఠశాల చైర్మెన్ వంగాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 2008లో 140 మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు 1500 మంది విద్యార్థుల సంఖ్యను కలిగి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామన్నారు.చదువే అన్నిటికంటే విలువైనదని, ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వీడ్కోలు సమావేశంను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,మాజీ ఎం పి టిసి బెజ్జం సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు, ఫ్లోర్ ఇన్చార్జి లు సలాకర్, నరసింహారెడ్డి, నాగ లక్ష్మి..ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీలు విద్యార్థుల తల్లిదండ్రులు, డ్యాన్స్ మాస్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు

నవ తెలంగాణ-సూర్యాపేట

సమాజంలో ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావులు అన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన నందిపాటి వెంకటేష్, పెన్‌పహాడ్ మండలం చీదేళ్ల గ్రామానికి చెందిన రెడపంగి తేజశ్రీల ఆదర్శ వివాహం సోమవారం స్థానిక ఎంవిఎన్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్న కానుకల పేరుతో పేదల కుటుంబాలపై ఆర్థిక భారాలు పడి ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భాల్లో ఈ విధంగా ఆదర్శవంతంగా కట్నకానుకలు లేకుండా హంగు ఆర్భాటాలు లేకుండా ఆదర్శ వివాహం చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ఆదర్శ, కులాంతర వివాహాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందన్నారు. ఆదర్శ వివాహం చేసుకున్న దంపతులు కుటుంబాలకే పరిమితం కాకుండా సమాజ మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా, సమాజ అభ్యున్నతికి పాటుపడే విధంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, టిపిడిఎల్ఎఫ్ జిల్లా కార్యదర్శి జే నరసింహారావు, సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి నాగమణి, నర్సింహులగూడెం మాజీ సర్పంచ్ నందిపాడు వెంకన్న, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నందిపాటి సతీష్, నాగేంద్రబాబు నాయకులు గోపాల్ దాస్ శ్రీరాములు, నందిపాటి శేఖర్, మహేష్, బన్నీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-చివ్వెంల



ఇంటర్ విద్యార్థులు వార్షిక పరీక్షలు భయపడకుండా జాగ్రత్తగా రాయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఐలాపురంలోని గిరిజన గురుకుల కళాశాల, పాఠశాలను కలెక్టర్ తేజస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంట గదిని సందర్శించి స్టాక్ రిజిస్టర్‌ని పరిశీలించి మెను ప్రకారం విద్యార్థినిలకు భోజనం వడ్డించాలని సిబ్బందికి సూచించారు. స్టాఫ్ హాజరు పట్టికని పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థినిలతో మాట్లాడుతూ బుధవారం నుండి జరగబోయే వార్షిక పరీక్షలలో భయపడకుండా బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. పదవతరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అలాగే ఉపాధ్యాయురాలు కూడా విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, అలాగే చదువులో వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని ప్రోత్సహించి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దుర్గాభవాని, వైస్ ప్రిన్సిపాల్స్ షభానా, కావ్య, వార్డెన్ లలిత పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరుబాట

నవతెలంగాణ- చిట్యాల



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి సీపీఐ(ఎం) పోరు బాట చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం నాడు జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై నేటి నుంచి గ్రామ, గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం ఆందోళన, పోరాటా కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు.వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి ఎండిపోతున్న వరి పొలాలు, మంచి నీటి సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు వంటి తదితర సమస్యల పై సర్వే చేపట్టినట్లు చెప్పారు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, సీనియర్ నాయకులు పామును గుళ్ళు అచ్చాలు, మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు,నెలికంటి నర్సింహా, ఐతరాజు యాదయ్య, పంది నరేష్, కోనేటి రాములు, కందగట్ల గణేష్,నకిరేకంటి రాములు, లింగస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు మూసీ పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. మంగళవారం అమ్మన బోలు గ్రామంలో ఉన్న ఇసుక రీచ్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేసేందుకు చెక్ పోస్ట్ ఏర్పాటు.చేసినట్లు చెప్పారు.ప్రతి వాహనాల వివరాలు సేకరించి నోట్ చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఇసుకను అక్రమంగా తరలించిన వారిపై, సహకరించిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఆయన వెంట నార్కట్ పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ క్రాంతి కుమార్ ,తదితరులు ఉన్నారు.



పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మంగళ వారం యాదగిరిగుట్ట విజయ డైరీ వద్ద నిరసన చేపట్టి రైతులతో కలిసి విజయడెయిరీ యాదగిరిగుట్టఇన్చార్జి బాలరాజుకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ మాట్లాడుతూ యాదగిరిగుట్ట విజయడెయిరీకి 35 గ్రామాల నుండి రోజుకు 6000 లీటర్ల రైతులు పాలు పోస్తున్నారని, ఒక బిల్లు సుమారు 40 లక్షల రూపాయలు రైతులకు రావాల్సి ఉందన్నారు. ఇప్పటికీ నాలుగు బిల్లులు పెండింగ్‌లో ఉండడం వలన సుమారు కోటీ 60 లక్షల రూపాయలు రైతులకు చెల్లించాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్ ,మాజీకో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,రైతు సంఘం నాయకులు పేరబోయిన బంగారి ,విజయ డైరీ గుండ్లపల్లి చైర్మన్ కంబాల మహేష్ సిపిఐ పట్టణ పట్టణ కార్యదర్శి గోపగాని రాజు రైతులు కంబాల కృష్ణ బొడ్డు యాదగిరి పేరబోయినసత్యం కంబాల రాజు బండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడిని నివారించాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సాయంత్రం మహిళలు ఖాళీబిందెలతో భువనగిరి జగదేపూర్ జాతీయ రహదారి మార్గంలోని హన్మాపురంలో మల్లన్న గుడి చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు పలువురు మాట్లాడుతూ తాగడానికి నీళ్ల దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సుమారు అరగంటకు పైగా ధర్నా చేయడంతో భువనగిరి నుంచి జగదేవపూర్ వెళ్లే మార్గంలో ట్రాఫిక్ జామ్ అయింది.అనంతరం ధర్నా నిర్వహించడంతో ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించాలి'

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండల పరిధిలోని నిమ్మికల్ గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ అధ్యక్షతన డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించిన జస్టిస్ సెమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయి అని, వాటిని సవరించి ఎస్సీ రిజర్వేషన్లను నాలుగు భాగాలుగా ఏబిసిడిలుగా వర్గీకరించాలని, మాదిగ మరియు ఉప కులాలకు 11 శాతం వాటా కల్పించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగ ఎమ్మెల్యేలకు రెండు మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, కళానేతలు గంట బిక్షపతి మాదిగ, యాతాకుల ప్రవీణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ములకలపల్లి మల్లేష్ మాదిగ, మారేపల్లి జగన్, కొండ రవి, నవీలే వెంకటేష్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సోమవారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు తనిఖీ చేయగా.. ప్రార్థన సమయానికి 36 మంది ఉపాధ్యాయులకు గాను కేవలం ఐదుగురు మాత్రమే ప్రార్థన సమయానికి హాజరు కావడంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే కలెక్టర్‌తో పాటు గిరిజన సొసైటీకి చెందిన సంబంధిత అధికారులకు గైర్హాజరైన ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఫోన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శంకర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్‌సిఓ బలరాం తోపాటు సొసైటీ అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశం పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారు. ఈ సమయంలో మరో పదిమందికి పైగా ఉపాధ్యాయులు ఆలస్యంగా పాఠశాలకు వచ్చిన విషయం తెలుసుకున్నారు. అనంతరం నివేదికను కలెక్టర్కు అందజేశారు. దీంతో కలెక్టర్ వెంటనే స్పందించి అనధికారికంగా విధులకు గైర్‌హాజరైన ప్రిన్సిపాల్‌తో పాటు మరో 15 మంది ఉపాధ్యాయులకు దీనిపై సంజాయిషీ అడుగుతూ నోటీసులు అందజేశారు. నోటీసులు అందుకున్న వారిలో ప్రిన్సిపాల్ అరుణశ్రీ, రెగ్యులర్ ఉపాధ్యాయులు ఎస్ అమరావతి, పి నీలారాణి, ఎస్కే పర్వీన, కే అపర్ణ, పార్ట్ టైం ఉపాధ్యాయులు జి సరిత, ఎం స్వరూప, కే నాగమణి, ఎస్కే సలీం, ఎల్ విజేత, ఏ రమాదేవి, పి శాంతి, ఆర్ భవాని, ఏం సరిత, పి అమృత, డి నాగమణి తదితరులు ఉన్నారు. ఏకంగా 15 మందికి పైగా ఉపాధ్యాయులకు కలెక్టర్ నోటీసులు ఇవ్వడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

తుంగతుర్తి సొసైటీలో యూరియాకు కొదవలేదు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రస్తుత సీజన్లో రైతుసేవా సహకార సంఘం సొసైటీలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం సొసైటీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు రైతులకు యూరియా దాదాపుగా 5000 పైగా బస్తాలు విక్రయించామని తెలిపారు. ప్రస్తుతం రైతులకు తమ సొసైటీలో అందుబాటులో ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం ఈ సీజన్లో తమ సొసైటీ ద్వారా రైతులందరికీ యూరియా ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. రైతులు ఎవరు యూరియా లేదని ఆందోళన చెందవద్దని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్‌లు పాల్గొన్నారు.

వయోవృద్ధుల ఆశ్రమం సందర్శన

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి మున్సిపల్ పరిధిలోని రాయగిరిలో సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత సందర్శించారు.ఆశ్రమంలో ఉన్న వారితో ముఖాముఖి జరిపి వారికి కల్పిస్తున్న వసతులను, ఆశ్రమ నిర్వహణ తీరును పరిశీలించి సంస్థ నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు.జిల్లా మానసిక ఆరోగ్య వైద్యులు డా ప్రీతి స్వరూప్ ఆశ్రయం పొందుతున్నవారిని విచారించి తగిన వైద్యం అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఆమె వెంట ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు, ఇతరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

- జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

నవతెలంగాణ-ఆలేరు టౌను



రైతులకు అందుబాటులో యూరియా ఉందని, సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిష్టర్లును పరిశీలించారు. ఎరువుల దుకాణాలలో ప్రతిరోజు యూరియా అమ్మకాలు ఈ పాస్ మిషన్ ద్వారానే జరగాలని, యాసంగి సీజన్ కు సరిపడా యూరియా, ఇతర ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు . ఆలేరు మండలంలో కో-ఆపరేటివ్ సొసైటీలు,ప్రైవేటు డీలర్ల దగ్గర మొత్తం 101 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని,రైతులు ఎరువులను సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే వాడాలని కోరారు. అధిక మోతాదులో వాడడం వలన పంట పొలాలకు చీడపీడల సమస్య అధికమవుతుందని సూచించారు. పంటకు కావాల్సిన ఎరువులను ఒకేసారి కాకుండా మూడు దఫాలుగా వేసుకోవడం వల్ల అధిక ప్రయోజనం ఉంటుందని తెలిపారు. అనంతరం కొలనుపాక రైతు వేదిక నుండి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యమంలో రైతులు, ఏఈఓలు నాగార్జున,షాకేర,శివకుమార్,ఎరువుల దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.

బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



రాబోయే తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకొని వారికి ఇచ్చి యువత డిక్లరేషన్ హామీలన్నిటిని అమలు చేసే విధంగా యువతకు 1000 కోట్ల రూపాయలతో బడ్జెట్ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి నిరుద్యోగ భృతి హామీని నేటికీ అమలు చేయలేదని అన్నారు. వెంటనే నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు కోసం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి ప్రతి నిరుద్యోగికి 4వేల భృతి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్, పెద్ది శివ తదితరులు పాల్గొన్నారు.

హలో పద్మశాలి చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజపేట

ఈనెల 9న హైదరాబాదు ఎగ్జిబిషన్ గ్రౌండ్లో 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ ఎనిమిదవ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభకు సంబంధించిన పోస్టర్ను మంగళవారం జిల్లా పద్మశాలి అధ్యక్షులు చిక్క వెంకటేశం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రచయిత భోగ హరినాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వైకుంఠం, జిలా సెక్రెటరీ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొద్దుల నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ గాడేపల్లి శ్రవణ్ కుమార్, మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీశైలం, పెంట గోపాల్,ఆడెపు లక్ష్మీనారాయణ, ఎక్కడదేవి లక్ష్మయ్య, సుంచ నారాయణ, పొట్టబత్తిని వెంకటేష్ ఆడెపు గణేష్,బిర్రు బాలకృష్ణ, గర్దాస్ శ్రీశైలం, సకినాల శ్రీను, గొట్టిపాముల సాయికృష్ణ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు అప్పగించాలి

నవతెలంగాణ-మోత్కూర్

గత ప్రభుత్వం మోత్కూరు మండల జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను వారికి భేషరతుగా అప్పజెప్పాలని బీజేపీ జిల్లా నాయకుడు ఏనుగు జితేందర్రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మోత్కూరులో విలేకర్లతో మాట్లాడారు.మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జామ చెట్ల బావి ప్రధాన రహదారి వెంట ఉన్న సర్వే నెంబర్ 151 లో మోత్కూరు మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులకు 28 మందికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలను కేటాయించి కలెక్టర్ నుండి పట్టాలు అందజేసిందని, కానీ నేటి పాలకుల నిర్లక్ష్యంతో జర్నలిస్టులకు వచ్చిన ప్లాట్లు వారు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వచ్చిన ప్లాట్ల విషయంలో సమస్యలు ఏమి ఉన్నా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు.వేతనాలు లేకుండా వృత్తి ధర్మం పాటించే జర్నలిస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, సీనియర్ నాయకులు అండెం సుధాకర్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శులు గుంటి సతీష్, రాదారపు మల్లేష్, బత్తిని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-తిరుమలగిరి

ఇంటర్ వార్షిక పరీక్షలకు సర్వసిద్ధం చేశామని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ సంజీవ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ మోడల్ కాలేజ్, తిరుమల సహకార జూనియర్ కాలేజ్ లను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. తెలంగాణ మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 131మంది, ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 180 మంది కాగా తిరుమల సహకార జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 165 మంది హాజరుకానున్నారని దీనికి అంత సిద్ధం చేశామని చీఫ్ సూపరిండెంట్ సంజీవ్ కుమార్ తెలిపారు.

పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలి

నవ తెలంగాణ - చండూరు



పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి పాలన తీరును నిరసిస్తూ మంగళవారం స్థానిక చౌరస్తాలో చెప్పుల దండలు మెడలో వేసుకుని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం వికలాంగులు వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల ఓట్లతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిచారన్నారు. ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుని హోదాలో తమ పార్టీ అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పింఛన్లు 6000 పెంచుతామని, ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖను,మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగించడంతోపాటు, ప్రత్యేక అధికారులను నియమిస్తామని హామీనిచ్చి నేడు విస్మరించారన్నారు. మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి, సంఘం జిల్లా మహిళా నాయకురాలు గుండెబోయిన అలివేలు, సంఘం మండల మహిళా అధ్యక్షురాలు కారంగుల రేణుక, చండూరు మండల ఉపాధ్యక్షులు పల్లగొని రవి, చండూరు మండలం యూత్ అధ్యక్షులు శ్రీకాంత్,మునుగోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు, మండల ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య, సంఘం నాయకులు సిద్దు, శివకుమార్,కృష్ణయ్య శైలజ,కళావతి,నాగమణి,నాగమ్మ గోవర్ధన్ రెడ్డి, ఈదా పరమేష్,పాల్గొన్నారు.

పరిశీలన పేరుతో అర్హులైన చేనేత కార్మికులకు అన్యాయం చేయొద్దు

- చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు

నవతెలంగాణ-మోత్కూర్



క్షేత్ర స్థాయి పరిశీలన పేరుతో అర్హులైన చేనేత కార్మికులకు అన్యాయం చేయొద్దని, అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మోత్కూరులో విలేకర్లతో మాట్లాడారు.గత ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి, చేనేతకు చేయుత, చేనేత భరోసా, చేనేత బీమా, పథకాలను ప్రవేశపెట్టిందని, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి మగ్గం కలిగిన ప్రతి చేనేత కార్మికునికి జియోట్యాగ్ నెంబర్ వేసి అమలు చేశారన్నారు.అవి చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోపడ్డాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం చేనేత కార్మికుల పోరాట ఫలితంగా ఆ పథకాలను పునర్ప్రారంభిస్తామని ప్రకటన చేసినప్పటికి, నేటికీ ప్రారంభించకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ, కార్మికులను అయోమయానికి గురిచేస్తుందని విమర్శించారు.ఇప్పటికే చేనేత శాఖ జిల్లా అధికారులు ఇంటింటికి తిరిగి జిల్లాలోని ప్రతి మగ్గాన్ని సర్వే చేశారని, కాని ప్రభుత్వం రీ సర్వే పేరుతో కాలయాపన చేస్తూ, అమలు చేయడంలో జాప్యం చేస్తుందని విమర్శించారు.

అగ్గి తెగులును నివారించాలి: ఏడీఏ ఎల్లయ్య

నవతెలంగాణ-మునగాల



అగ్గితెగులు నివారణకు రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలను చేపట్టాలని లేని పక్షంలో అధికంగా నష్టపోయి దిగుబడి తగ్గే అవకాశం వుందని కోదాడ వ్యవసాయ సంచాలకుల ఎల్లయ్య అన్నారు. మంగళవారం మునగాలలో వ్యవసాయ అధికారి బుంగా రాజుతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతవారం రోజుల నుంచి రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గి, చలి పెరగ డం వల్ల అగ్గి తెగులు వృద్ధి అధికమైందన్నారు. మొదటి దశలోనే నివారించకపోతే క్రమంగా కంకుల మెడపై నల్లని మచ్చలు ఏర్పడి, పోషకాలు అందక మెడలు విరిగి పోతాయని చెప్పారు. అగ్గి తెగులు గుర్తించిన వెంటనే యూరియా వేయటం ఆపేయాలన్నారు. తెగులు నివారించేందుకు ట్రై సైక్లోజోల్ 0.6 గ్రాములు లేదా ఐసో్ప్రోథాయిలిన్ 1.5 ఎంఎల్ లేదా కాసుగామైసిన్ 2.5 ఎంఎల్ లేదా ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్‌ంటే బ్యుకొనజోల్ 0.8 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఇంకా సుడిదోమ తెగులుతో పొలం సుడులు సుడులు గా ఎండి పోతుందన్నారు.నివారణకు నత్రజని వేయటం మానుకోవాలన్నారు. సింథటిక్ పైరిత్రాయిడ్ పురు గుమందులను పిచికారి చేయరా దని సూచించారు. చివరిగా డైనటో ఫ్యూరాన్ 0.4 గ్రాములు లేదా బ్యూప్రో ఫెజిన్1.6ఎంఎ ల్ లేదా పైమెట్రోజెయిన్ 0.6 గ్రాములు, లేక ఫ్లోనికామైడ్ 0.4 గ్రాముల మందును దుబ్బుల మొద ల్లు తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు. కంపు నల్లి పురుగు గింజ పాలు పోసుకునే దశలో నష్టం కలిగిస్తుం దని తెలిపారు.నివారణ చర్యల కోసం క్లోరిఫైరిఫాస్ 2.5 ఎంఎల్ లేదా మలాథియాన్ 2 ఎంఎల్ నీటిలో కలిపి కంకులు, దుబ్బులు మొత్తం తడిచేలాగా పిచికారి చే యాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, భవాని, రేష్మ నాగు పాల్గొన్నారు.

7న సీపీఐ(ఎం) విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-మునగాల

ఈ నెల 7న మండల కేంద్రంలోని సుందరయ్య భవన్లో సీపీఐ(ఎం) మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల మండల కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మదర్‌డెయిరీ రైతులకు పాల బిల్లులు చెల్లించాలని నిరసన

నవతెలంగాణ-రాజపేట



పాడి రైతులకు పెండింగ్ పాలబిల్లులు చెల్లించాలని మంగళవారం మదర్‌డెయిరీ వద్ద నిరసన చేపట్టారు.మదర్ డైరీ మేనేజర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడుతూ ఇప్పటికే నాలుగు బిల్లులు పెండింగ్లో ఉండడం వలన రైతులకు ఇబ్బందిగా మారి అప్పులు చేసి పశువులకు దాణా కొనుగోలు చేస్తున్నారన్నారు. వారి కుటుంబాల పోషణ కొరకు పాలనే నమ్ముకున్న రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు.50 శాతం సబ్సిడీపై పశువుల మందులను పంపిణీ చేయాలన్నారు.పశువులకు గేదెలకు రైతులకు బీమా సౌకర్యం కల్పించాలని, బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాజపేట మండల అధ్యక్షుడు ఒగ్గు కర్ణాకర్, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి మూల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాల్ రెడ్డి గెలుపు పట్ల ఉపాధ్యాయుల హర్షం

నవతెలంగాణ-మర్రిగూడ

పిఆర్ టియు సంఘం బలపరిచిన వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగలి శ్రీపాల్ రెడ్డి గెలుపు పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ముందు భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు టపాసులు కాల్చిస్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు పాల్వాయి వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు,రాష్ట్ర బాధ్యులు బిట్టు శ్రీనివాస్,జిల్లా బాధ్యులు బాలాజీ నాయక్,లింగస్వామి,కరుణాకర్ రెడ్డి,రాజు, సవిత, సుమన, వేదవతి, భాగ్యలక్ష్మి, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నేటి నుండి 25 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు సవ్యంగా నిర్వహించేందుకు గాను పరీక్షలు నిర్వహించే కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్ ను విధించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలోని తహసిల్దార్లను ఆదేశించారు. ఈ మేరకు ఆమే ఉత్తర్వులు జారీ చేస్తూ ఇంటర్మీడియట్ పరీక్షల సక్రమ నిర్వహణకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్షలు జరిగే కేంద్రాల పరిధిలో పరీక్షలు జరిగే సమయంలో 200 మీటర్ల పరిధిలో 144 వ సెక్షన్ విధించాలని ఆదేశించారు. అంతేకాక పరీక్షయ కేంద్రాలకు దగ్గరలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను పరీక్షలు నిర్వహించే సమయంలో మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



6న పట్టణ పేదల సదస్సు

నవ తెలంగాణ - క్లాక్ టవర్

గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణ పేదలకు వర్తింప చేయాలని మార్చి 6న దొడ్డి కొమరయ్య భవన్లో జరిగే పట్టణ పేదల సదస్సు జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ పిలుపునిచ్చారు. మంగళవారం శేషమ్మ గూడెం ఎస్సీ కాలనీ నల్లగొండ పట్టణంలోని భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపచేయాలని12000 వేల రూపాయలు ఇవ్వాలని , పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేయడం జరిగింది . ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ భూమిలేని వారు గ్రామాల్లోనే పేదవార పట్టణాల్లో ఉంటే పేదవారు కాదా అని ప్రశ్నించారు 14 లో ఉన్న పేదవారికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి రుద్రాక్షి రామచంద్రయ్య , నకెరకంటి జానయ్య , పేరం రాములు, రుద్రాక్షి రాములు ,తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ట్రైబల్ సెక్రెటరీ డాక్టర్ శరత్

నవతెలంగాణ-భువనగిరి



స్థానికగిరిజన ఆశ్రమ పాఠశాలను డా.శరత్, సెక్రెటరీ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మంగళవారం సందర్శించారు. హాస్టల్‌లో గల విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ సరిగ్గా పాటిస్తున్నారా, భోజనము మంచిగా ఉంటుందా, టీచర్స్ చదువు మంచిగా చదువు చెప్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.మంగళవారం భోజనంలో బీట్ రూట్ వండాల్సి ఉండగా క్యారెట్ వండి పెట్టినందుకుగాను ఇన్‌చార్జి వార్డెన్‌పై, వండిన కుక్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో డీఆర్డీఓ పీడీ నాగిరెడ్డి,ఇన్‌చార్జి వార్డెన్ సందీప పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా...!

నవతెలంగాణ -పెద్దవూర

మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం మండల విద్యాశాఖాధికారి తరి రాము పర్యవేక్షణ లో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. పెద్దవూర మెయిన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికీ ఎంఈఓ బహుమతులు అందజేశారు.



పొట్టేవాని తండా ప్రాథమిక పాఠశాలలో..

మండలంలోని పొట్టేవాని తండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. చిన్నరులు ఉపాధ్యాయులుగా ,పరిపాలకులుగా మారి ఒక రోజు విధులను నిర్వర్తించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిగా రమావత్ మహేశ్వరి, మండల విద్యాధికరిగా రమావత్ కిషోర్, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులుగా బానావత్ సంగీత,పెదానోపాధ్యాయులుగా రమావత్ హర్షకుమారి,ఉపాధ్యాయులుగా వంశీ,మధుమతి, మధుశ్రీ,సాయికుమార్, అర్జున్, గుగులోతు అంజలి,సాత్విక్ తమ ఒకరోజు విదులను సమర్ధవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి,ఉపాధ్యాయులు సంధ్య, గంగమ్మ విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు.

చండూరు : మండలంలోని బంగారిగడ్డలో బంగారుగడ్డ గ్రామంలో మంగళవారం ఘనంగా స్వపరి పాలన దినోత్సన్ని నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఒకరోజు వివిధ పాత్రలో ముఖ్యమంత్రిగా ఎస్ స్వామి, విద్యాశాఖ మంత్రిగా జె నందిని, ఎంపీ గా కే మహేశ్వరి, ఎమ్మెల్యేగా జక్కలి చింటు, జాయింట్ కలెక్టర్ గా బి ప్రవళిక, కలెక్టర్ గా కే రశ్మిత, జిల్లా విద్యాశాఖ అధికారిగా జె నందిని,మండల అభివృద్ధి అధికారిగా ఇందు, మండల విద్యాధికారి గా ఎన్ పూజ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామలింగయ్య ,ఉపాధ్యాయులు బి నరసింహ చారి, టి వెంకటేశ్వర్లు , అరుణ, బాబమ్మ తులసి, యశోద , శోభ పాల్గొన్నారు.

3 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 3 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని వెంకటాద్రిపాలెంలో మంగళవారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో ధీరావత్ సోని తన ఇంటి వరండాలో మొత్తం 6 బస్తాల్లో సుమారు 3 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారన్న సమాచారం మేరకు దాడి చేసి బియ్యాన్ని పట్టుకోని సోపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సోనీపై గతంలో కూడా పీడీఎస్ బియ్యం దందాపై కేసులు ఉన్నాయని అన్నారు. ఎవరైనా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచినా, అమ్మినా, రవాణా చేసినా కేసులు నమోదు చేస్తామన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మెన్‌గా బైరబోయిన లక్ష్మణ్, వైస్‌చైర్మెన్‌గా జెల్ల వెంకటేష్, జనరల్ సెక్రెటరీగా కడారి మల్లేష్, సెక్రెటరీలుగా జాల శేఖర్ రెడ్డి, మస్కు బాబు, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, సాల్వేరు లింగం, కోశాధికారి గా మోటే గోపాల్, జాయింట్ సెక్రెటరీలుగా కందుకూరి దుర్యోధన, కామిశెట్టి చంద్రశేఖర్, గంగాపురం ప్రవీణ్, బోడ మార్కండేయ, కమిటీ సభ్యులుగా కోట నరేందర్, మోటె మల్లేష్, రుద్రా గణేష్, వడ్లకొండ నరసింహ, కునూరు సుధాకర్, పాండురంగ చారి, నామానంది పురుషోత్తం, ఐలాపురం నగేష్, బింగి సైదులు, బెదరకోట లక్ష్మణ్, పల్లపు రవి, లవణం ఉపేందర్, ఈతాపుల రాజు, కునూరు నరసింహ, సుర్వి లింగస్వామి, బాకూరి శివ, నూకల రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రధానోపాధ్యాయురాలిని సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్



జిల్లా కలెక్టర్ విద్యార్థినిల కోసం పంపిన బూట్లకు డబ్బులు వసూలు చేసిన ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ముడావత్ జగన్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. గతంలో జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం కోసం కొన్ని ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేశారని అందులో బాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, బెల్ట్, షఉ స్వయంగా కలెక్టర్ నిధుల నుంచి విద్యార్థులకు ఉచితంగా ఇచ్చారని తెలిపారు. కానీ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులకు ఇచ్చిన బూట్లకు ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు ఇవ్వాలని ఇబ్బందులు పెడుతూ విద్యార్థుల వద్ద నుంచి రూ.20 నుంచి రూ.50 వరకు మొత్తంగా రూ.50వేలను వసూలు చేశారని ఆరోపించారు. కలెక్టర్ ఇచ్చిన వస్తువులకు కూడా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సదరు ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రసన్న, మౌనిక, రాధిక, వరలక్ష్మీ, భూలక్ష్మీ, రాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

నవతెలంగాణ-రామన్నపేట



పరీక్షలు రాసే విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలను రాయాలని ఎస్ఐ పి.మల్లయ్య విద్యార్థులకు సూచించారు. స్థానిక శ్రీ హిందూ కళాశాలలోని ఆడిటోరియంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో రాబోయే పదవ తరగతి పరీక్షలను ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా, ధైర్యంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలన్నారు.విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. మండల స్థాయి టాలెంట్ టెస్టులో 153 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు, మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, పీఎన్ఎం జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, మండల నాయకురాలు పొట్లచెరువు గాయత్రి, దామెర వంశీకృష్ణ, బోనగిరి సాయి, గట్టు గోపిక, ఈటెల్లి నిషి, కొండగడప చరణ్, సంతోష్ నాయక్, నీల స్ఫూర్తి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

అఖిలభారత పద్మశాలి సంఘం మహా సభను జయప్రదం చేయండి

రాజ్యాధికారం సాధించాలంటే ఐక్యత ఉండాలి

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి

నవతెలంగాణ- రామన్నపేట



అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9న హైదరాబాదులోని ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న 17వ మహాసభను చెనేత వృత్తిదారులు, పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలోని సిరిపురం గ్రామంలో మంగళవారం మహాసభల సన్నాహక సమావేశాన్ని సంగం మండల అధ్యక్షులు ఈడెం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ 1921లో కొండ లక్ష్మణ్ బాపూజీ ఆధ్వర్యంలో కుల సంఘం ఏర్పడిందన్నారు. ఈ మహాసభ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని, ఈ మాసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. మనలో ఇంకా రాజకీయ చైతన్యం రాలేదని, పోరాట పటిమను అలవర్చుకోవాలన్నారు. వృత్తి చేసుకొని మాత్రమే జీవనం సాగిస్తున్నామని ఆయన అన్నారు. ఈ వృత్తిలోనూ అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించుకోవాలని, ప్రభుత్వం నుంచి రావలసిన సబ్సిడీలు, రాయితీలు రావాల్సి ఉన్నాయని వాటిని రాబట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనకు మనమే రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని, అందుకోసం పద్మశాలీయులు అందరూ ఐక్యతతో మెలగాలని ఆయన సూచించారు. మన జనాభా అత్యధికంగా ఉన్న గ్రామాలలో మనకు మనమే ఓట్లు వేసుకొని రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని ఆయన సూచించారు. పద్మశాలి సమాజం అన్ని రంగాలలో ముందుకు సాగడం కోసం ఈ మహాసభ దోహదపడుతుందని, ప్రతి పద్మశాలీయుడు తప్పక తరలి రావాలని ఆయన కోరారు. అనంతరం మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సన్నాహక సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు, అవ్వారు భాస్కర్, శ్రీధర్, వైకుంఠం, రవ్వ పాండు, నాయకులు పున్న వెంకటేష్, బడుగు రమేష్, మిర్యాల భాస్కర్, రచ్చ యాదగిరి, సంగిశెట్టి సుదర్శన్, పున్న అమరేందర్, జెల్ల శ్రీనివాస్, రాపోలు స్వామి, కోడి పాండునాథ్, కైరం కొండ నాగభూషణ్, అప్పం గోయల్, రాపోలు బలరాం, వనం నరసింహ, దత్తాత్రేయ, లక్ష్మీనారాయణ, గంజి అశోక్, గండూరి నరేష్, మహేశ్వరం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి విజయం పట్ల హర్షం

నవ తెలంగాణ -నకిరేకల్

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా పీఆర్టీయూ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నకిరేకల్ పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు వంటల ఆనంద్ బాబు, చిక్కుల సుధాకర్, గౌరవాధ్యక్షురాలు కడారి అనిత, వివిధ మండలాల బాధ్యులు పున్న శ్రీనివాస్, గుత్తా ప్రభాకర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా రమేష్, గుడిపల్లి కుశలవ, వేణుగోపాలరావు, సారంగి నాగయ్య, యాదయ్య, ముసుకు కవిత, రామచంద్రయ్య పాల్గొన్నారు.

నీళ్లు లేక ఎండిన వరికి ఎకరాకు రూ.40వేల నష్టపరిహారమివ్వాలి

బీఆర్ఎస్ మండల నాయకులు మిర్యాల మల్లేష్

నవ తెలంగాణ -రామన్నపేట



భూగర్భ జలాలు అడుగం టడంతో ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 40వేల రూపాయల నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మిర్యాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేసవి ప్రారంభం కాకముందే రామన్నపేట పట్టణ కేంద్రంలో బుగర్భ జలాలు అడుగంటి చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతుల పొలాలాలను పరిశీలించి, నష్ట పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.